తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
ఖమ్మం - నల్లగొండ
భద్రాద్రి కొత్తగూడెం
సూర్యపేట
యాద్రాద్రి భువనగిరి
ఆదివారం
11 అక్టోబర్ 2026
Follow :




# సొంత భూమిలోనే.. రైతుకు కష్టాలు..

- ఫిర్యాదులు చేసినా న్యాయం కరువు
- ఐదు ఫిర్యాదులు..కేసు ఒక్కటీ నమోదు కాలేదంటున్న బాధితుడు
- పోలీసుల తీరుపై అనుమానాలు..?



**సొంత భూమిలో వ్యవసాయం చేసుకోవాల్సిన రైతుకు అడుగడుగునా అడ్డంకులు ఎదురవుతున్నాయనే ఆరోపణలు యాదాద్రి భువనగిరి జిల్లాలో కలకలం రేపుతున్నాయి. తన భూమిలో ఇతరులు జోక్యం చేసుకుంటున్నారని, తన ఫెన్సింగ్‌ను ధ్వంసం చేశారని, పంట మొక్కలను నరికివేశారని ఆరోపిస్తూ ఓ యువ రైతు పోలీసులను ఆశ్రయించినా న్యాయం జరగడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు. తాను ఐదు ఫిర్యాదులు ఇచ్చినా ఒక్కదానిపై కూడా కేసు నమోదు చేయలేదని, మరోవైపు తనపైనే కేసులు నమోదు చేశారని పల్లెర్ల గ్రామానికి చెందిన భూమికి సంబంధించిన రైతు ఏనుగు గౌతమ్ రెడ్డి ఆరోపిస్తున్నారు. ఈ వ్యవహారంలో పోలీసుల స్పందన, చర్యల తీరుపై ప్రశ్నలు తలెత్తుతున్నాయి.**

నల్లగొండ ప్రతినిధి, అక్టోబర్ 10 (జనంసాక్షి)



**భూ బదలాయింపుతో మొదలైన వివాదం**

ఆత్మకూరు (ఎం) మండలం పల్లెర్ల గ్రామ పంచాయతీ పరిధికి చెందిన ఏనుగు గౌతమ్ రెడ్డికి సుమారు 15 ఎకరాల 8 గుంటల వ్యవసాయ భూమి ఉన్నట్లు ఆయన తెలిపారు. భూమి సరిహద్దుల విషయంలో రెవెన్యూ అధికారులు పోలీసుల సమక్షంలో, పక్క భూముల పట్టాదారుల సమక్షంలో సర్వే నిర్వహించారని పేర్కొన్నారు. క్షేత్రస్థాయిలో 15 ఎకరాల 4 గుంటల భూమి ఉన్నట్లు గుర్తించి హద్దులు నిర్ణయించడంతో, వాటి చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటు చేసుకున్నట్లు వివరించారు. ఈ క్రమంలో ఏనుగు రామలక్ష్మారెడ్డితో దారి కోసం నాలుగున్నర గుంటల భూమిని పరస్పరం సేల్ డీడ్ ద్వారా బదలాయించుకున్నామని, ఈ రిజిస్ట్రేషన్ జూన్ నెలలో జరిగిందని గౌతమ్ రెడ్డి తెలిపారు. అయితే, ఒప్పందం ప్రకారం భూమి బదలాయింపు జరిగిన తర్వాత కూడా తిరిగి భూమిని ఇవ్వాలని ఒత్తిడి చేస్తున్నారని,



తనకు రావాల్సిన భూమిని మాత్రం ఇవ్వడం లేదని ఆరోపించారు.

**ఫెన్సింగ్ ధ్వంసం.. హద్దురాళ్ల తొలగింపు**

తన వ్యవసాయ భూమికి ఏర్పాటు చేసుకున్న ఫెన్సింగ్‌ను, హద్దు రాళ్లను రామలక్ష్మారెడ్డి, ఆయన అనుచరులు తొలగించి ధ్వంసం చేశారని గౌతమ్ రెడ్డి ఆరోపించారు. రెవెన్యూ అధికారులు నిర్ణయించిన హద్దులకు సంబంధించిన రాళ్లను తొలగించినవారిపై చర్యలు తీసుకోవాలని పోలీసులకు ఫిర్యాదుచేసినా స్పందన లేదని వాపోయారు. తన ఫామ్ ఆయిల్ తోటలోని పంటకు వచ్చిన కొన్ని మొక్కలను నరికివేశారని, ఫెన్సింగ్ వైర్లు చోరీ చేశారని, తోటకు నిప్పు పెట్టారని కూడా ఆరోపించారు. ఘటనలకు సంబంధించి తన వద్ద ఆధారాలున్నాయని, అయినప్పటికీ తన ఫిర్యాదులపై సముచిత చర్యలు తీసుకోవడం లేదని పేర్కొన్నారు.

**బాధితుడిపైనే కేసులు..**

తనపై భారతీయ న్యాయ సంహిత (బీఎన్ఎస్) సెక్షన్లు 329(3), 324(4), 352, 351(2), 3(5) కింద కేసులు నమోదు చేశారని గౌతమ్ రెడ్డి తెలిపారు. అయితే, తనపై దాడి జరిగిందని, తన ఆస్తికి నష్టం కలిగించారని ఇచ్చిన ఐదు ఫిర్యాదులపై కేసులు నమోదు చేయలేదని ఆరోపించారు. ఫామ్ ఆయిల్ మొక్కలు నరికివేసిన ఘటనపై ఎఫ్ఐఆర్ నమోదు చేసినప్పటికీ, ఇప్పటివరకు చార్జిషీట్ దాఖలు చేయలేదని ఆయన పేర్కొన్నారు. ఈ వ్యవహారంలో సంబంధిత వ్యక్తులపై పూర్తిస్థాయిలో చర్యలు ఎందుకు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. తన ఫిర్యాదులపై స్పందన లేకపోవడం, తనపైనే కేసులు నమోదు కావడం వల్ల తీవ్ర మానసిక ఆందోళనకు గురవుతున్నానని ఆవేదన వ్యక్తం చేశారు.

**మూడు రోజుల పాటు స్టేషన్‌లోనే ఉంచారంటూ..**

గత నెలలో వరుసగా మూడు రోజుల పాటు ఉదయం 7 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు తనను పోలీస్ స్టేషన్‌లో కూర్చోబెట్టారని, ఎస్ఐ దుర్భాషలాడారని గౌతమ్ రెడ్డి ఆరోపించారు. ఈ విషయమై సీఐ, డీఎస్పీ, ఎస్పీ స్థాయి అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ తనకు న్యాయం జరగలేదని తెలిపారు. తన ఫిర్యాదులపై కేసులు నమోదు చేయాలంటే ఎస్పీ చెబితేనే చేస్తానని ఎస్ఐ అంటున్నారని బాధితుడు ఆరోపించారు. ఈ నేపథ్యంలో జిల్లా కలెక్టర్‌తో పాటు డీజీపీకి కూడా ఫిర్యాదు చేయనున్నట్లు వెల్లడించారు. భూ వివాదంలో ఇరుపక్షాల వాదనలు పరిశీలించి, రెవెన్యూ రికార్డులు, సర్వే వివరాలు, అందుబాటులో ఉన్న ఆధారాల ఆధారంగా నిష్పక్షపాతంగా విచారణ జరిపాలని స్థానికంగా చర్చ జరుగుతోంది.

**ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించేనా?**

తన భూమి, పంట, ఆస్తికి రక్షణ కల్పించాలని, తన ఫిర్యాదులపై నిష్పక్షపాతంగా విచారణ జరిపి చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని గౌతమ్ రెడ్డి కోరుతున్నారు. బాధితుడి ఆరోపణల్లో వాస్తవాలను ఉన్నతాధికారులు పరిశీలించి, ఇరుపక్షాల వాదనలు విని న్యాయం చేస్తారా? భూ వివాదానికి చట్టబద్ధమైన పరిష్కారం లభిస్తుందా? అన్నది వేచి చూడాలి.



**విచారణ చేసి చర్యలు తీసుకుంటాం : ఎస్ఐ లక్ష్మీనారాయణ**

**ఈ ఆరోపణలపై ఆత్మకూరు (ఎం) ఎస్ఐ లక్ష్మీనారాయణను వివరణ కోరగా, గౌతమ్ రెడ్డి ఇచ్చిన ఫిర్యాదుపై విచారణ చేస్తున్నట్లు తెలిపారు. పంట మొక్కలు నరికివేసిన ఘటనకు సంబంధించి ఎఫ్ఐఆర్ నమోదు చేసిన సమయంలో తాను అక్కడ లేనని, చార్జిషీట్ దాఖలు చేయలేదని, తదుపరి చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. పోలీసులు ఏకపక్షంగా వ్యవహరించడం లేదని స్పష్టం చేశారు.**

# సారపాక విద్యుత్ శాఖ అధికారిపై ఆరోపణలు.. విజిలెన్స్ తనిఖీలపై చర్చ!

- **అవకతవకలు జరగలేదన్న ట్రాన్స్‌కో ఏఈ.. విచారణకు సిద్ధమని వెల్లడి.**
- **వినియోగదారులు, రైతుల సమస్యలపై ఉన్నతాధికారులు స్పందించేనా?**



**బూర్గంపహాడ్ అక్టోబర్ 10 (జనంసాక్షి)**
భద్రాద్ర కొత్తగూడెం జిల్లా, బూర్గంపహాడ్ మండలం సారపాక విద్యుత్ శాఖ పరిధిలో పని చేస్తున్న ఓ అధికారిపై విద్యుత్ వినియోగదారులు, రైతుల నుంచి పలు ఆరోపణలు వినిపిస్తున్నాయి. విద్యుత్ స్తంభాల ఏర్పాటు, ట్రాన్స్‌ఫార్మర్ల మంజూరు, విద్యుత్ లైన్ల మార్పు వంటి పనుల్లో జాప్యం జరుగుతోందని బాధితులు ఆరోపిస్తున్నట్లు సమాచారం. ఈ నేపథ్యంలో సదరు అధికారిపై విజిలెన్స్ అధికారులు తనిఖీలు నిర్వహించినట్లు ప్రచారం జరుగుతుండటం చర్చనీయాంశంగా మారింది. అయితే ఈ తనిఖీలకు సంబంధించి అధికారిక ధ్రువీకరణ అందుబాటులో లేదు. సుమారు 17 మంది వినియోగదారులు అవసరమైన ప్రక్రియ పూర్తి చేసినప్పటికీ ఏడాది కాలంగా విద్యుత్ స్తంభాల ఏర్పాటు జరగలేదని ఆరోపణలు ఉన్నాయి. రెడ్డిపాలెం, కృష్ణసాగర్, మోతె, ఇరవండి ప్రాంతాలకు చెందిన రైతులు ట్రాన్స్‌ఫార్మర్ల కోసం ఎదురు చూస్తున్నారని తెలుస్తోంది. కొత్త ఇళ్ల నిర్మాణాల సమయంలో విద్యుత్ స్తంభాలను మార్చడం, అడ్డుగా ఉన్న తీగలను జరపడం వంటి పనుల కోసం అధిక మొత్తం లో డబ్బులు డిమాండ్ చేస్తున్నారనే ఆరోపణలు కూడా వినిపిస్తున్నా యి. కొందరు కాంట్రాక్టర్లతో కుమ్మ క్కై పనులు చేస్తున్నారనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

**- ఆరోపణలను ఖండించిన ఏఈ..**
ఈ ఆరోపణలపై సంబంధిత ట్రాన్స్‌కో ఏఈని వివరణ కోరగా, తన పరిధిలో ఎలాంటి అవకతవకలు జరగలేదని స్పష్టం చేశారు. తాను పారదర్శకంగా విధులు నిర్వహిస్తున్నానని, ఆరోపణలను ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉన్నానని తెలిపారు. బినామీ కాంట్రాక్టర్ల గురించి తనకు తెలియదని, నిజాయితీ, నిబద్ధతతో పనిచేస్తున్నానని పేర్కొన్నారు.

**విచారణతోనే వాస్తవాలు వెలుగులోకి..**
ఓవైపు వినియోగదారులు, రైతుల నుంచి ఆరోపణలు వ్యక్తమవుతుండగా, మరోవైపు సంబంధిత అధికారి వాటిని ఖండిస్తున్నారు. విజిలెన్స్ తనిఖీలపై వస్తున్న సమాచారాన్ని సంబంధిత అధికారులు స్పష్టం చేయడంతో పాటు, పెండింగ్ పనులు, వినియోగదారుల ఫిర్యాదులు, సంబంధిత రికార్డులపై సమగ్ర విచారణ జరిపితే వాస్తవాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉంది. విచారణ పూర్తయ్యే వరకు ఆరోపణలు వాస్తవమా కాదా అని వేచి చూడాల్సిందే.



## గరీబ్‌పేట గ్రామంలో కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్

**భద్రాద్రి కొత్తగూడెం అక్టోబర్ 10 (జనం సాక్షి):**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్ ఆదేశాల మేరకు సుజాతనగర్ మండల పరిధిలోని గరీబ్‌పేట గ్రామంలో శనివారం తెల్లవారుజామున 04:00 గంటల నుంచి 07:00 గంటల వరకు కొత్తగూడెం డీఎస్పీ ఆదినారాయణ పర్యవేక్షణలో కొత్తగూడెం సబ్ డివిజన్ పోలీసులు కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించారు. ఈ తనిఖీల్లో సరైన ధ్రువపత్రాలు లేని 68 ద్విచక్ర వాహనాలు, 19 త్రిచక్ర వాహనాలను గుర్తించి, మొత్తం 87 వాహనాలపై చట్టప్రకారం జరిమానాలు విధించారు. అదేవిధంగా 30 ఐఎంఎఫ్ఎల్ మద్యం సీసాలను స్వాధీనం చేసుకున్నారు.ఈ సందర్భంగా డీఎస్పీ గ్రామస్థులతో మాట్లాడుతూ, గంజాయి, మాదకద్రవ్యాల వల్ల కలిగే అనర్థాలు, ఎన్‌డీపీఎస్ చట్టం కింద ఎదురయ్యే చట్టపరమైన పరిణామాలపై అవగాహన కల్పించారు. మాదకద్రవ్యాల అక్రమ రవాణా, విక్రయాలు లేదా వినియోగానికి సంబంధించిన సమాచారం తెలిస్తే వెంటనే పోలీసులకు తెలియజేయాలని సూచించారు సైబర్ మోసానికి గురైన వెంటనే 1930 హెల్ప్‌లైన్‌కు ఫిర్యాదు చేయాలని తెలిపారు.ఇటీవల నమోదైన కేసుల్లో నిందితులుగా ఉన్న వ్యక్తులకు కౌన్సెలింగ్ నిర్వహించి, పునరావృతంగా నేరాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజలు ట్రాఫిక్ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని, శాంతిభద్రతల పరిరక్షణకు పోలీసు శాఖకు సహకరించాలని, గ్రామంలో మతసామరస్యాన్ని కాపాడాలని డీఎస్పీ సూచించారు. ఈ కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ లో సిఐలు యాసీన్, వెంకటేశ్వర్లు, ఇంద్రసేనారెడ్డి, జితేందర్, శ్రీలక్ష్మి, పోలీస్ అధికారులు, సుమారు 120 మంది పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## భద్రాచలంలో ఘనంగా ‘శ్రీశ్రీ మార్గం’ కవితా సంకలనం, దశాబ్ది సాహిత్య ప్రత్యేక సంచిక ఆవిష్కరణ

**భద్రాచలం అక్టోబర్ 10 (జనంసాక్షి)**
తెలంగాణ సాహిత్య ఆధ్వర్యంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ నిర్వహణలో భద్రాచలంలో ‘శ్రీశ్రీ మార్గం’ అంతర్రాష్ట్ర కవితా సంకలనం, దశాబ్ది సాహిత్య ప్రత్యేక సంచిక ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా జరిగింది. తాతోలు దుర్గా చారి అధ్యక్షతన జరిగిన ఈ సభలో ప్రముఖ సాహితీవేత్తలు పాల్గొన్నారు. ‘శ్రీశ్రీ మార్గం’ కవితా సంకలనాన్ని తాళ్లూరి పంచాక్షరి, మాగంటి సాయి సూర్య, జీఎస్ శంకరరావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా దుర్గా చారి మాట్లాడుతూ, చిరకాల సంకల్పమైన కవితా సంకలనం ఆవిష్కరణకు సహకరించిన ప్రముఖులకు కృతజ్ఞతలు తెలిపారు. మండల సుబ్బారావు మాట్లాడుతూ కవులంతా సమాజంలోని వివిధ అంశాలపై దృష్టి సారిస్తూ, సమాజానికి ఉపయోగపడే కవిత్వాన్ని రాయాలని సూచించారు. ప్రముఖ పద్యకవి మాల్యశ్రీ దశాబ్ది సాహిత్య ప్రత్యేక సంచికను ఆవిష్కరించారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కట్టు కోజ్వల ఆనందాచారి సంచికను సమీక్షిస్తూ, తెలంగాణ ఉద్యమం నుంచి దశాబ్ద కాలంలో సాహిత్యంలో వచ్చిన మార్పులు, కవిత్వం, వ్యాసాలు, ప్రముఖుల ఇంటర్వ్యూలను ఇందులో పొందుపరిచినట్లు తెలిపారు. సిరంశెట్టి కాంతారావు, తిప్పిన సిద్ధులు, డాక్టర్ గోళ్ల భూపతిరావు, డాక్టర్ దిలావర్, తిట్టే లలిత తదితరులు సాహిత్యంపై తమ సందేశాలను అందించారు. కార్యక్రమానికి రాజేష్, వై. పూర్ణిమ వ్యాఖ్యాతలుగా వ్యవహరించారు. ఈ సందర్భంగా సంకలనాల రూపకల్పనకు కృషి చేసిన దుర్గా చారి, ఆనందాచారిని అభినందించారు. అనంతరం ‘శ్రీశ్రీ మార్గం’లో కవితలు రచించిన కవులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో శ్రీ గిరి ప్రసాద్ చింతూరు వెంకటరావు, తోకల సాంబశివరావు, కట్ట వెంకటరమణ, జె ఆర్ మూర్తి,బోసు బాబు, కే సైదులు,శ్రీమతి సోంపాక సీత,కె.కనక దుర్గా,



కేబీ శ్రీ ఉమాదేవి, సిహెచ్ నాగవేణి కె నాగలక్ష్మి సాయికుమారి మట్టి సురేష్ బత్తుల వెంకటేశ్వర్లు, సిద్ధాంతపు ప్రభాకర చారి, బిజెఎల్ పి దాసు ,జి వేణుగోపాల్ సిహెచ్ విజయలక్ష్మి వాణి రామ్, కృష్ణకుమారి, కే. ప్రశాంతి, ఎస్ శ్రీలత,ఎస్ రాజేశ్వరి, జి తులసి,అరుణ,నిఖిత, శ్యామల రవి వర్మ తదితర కవులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు చివరగా కవిత్వం రాసిన శ్రీ శ్రీ మార్గం కవులందరికి అభినందన సత్కారాలు చేశారు. పలువురు కవులు, సాహిత్యాభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




## ఇది మోడీ పాలన కాదు కేడీల పాలన జంతర్ మంతర్లు అక్రమ అరెస్టులను ఖండించండి న్యూడెమోక్రసీ

**భద్రాద్రి కొత్తగూడెం, అక్టోబర్ 10(జనం సాక్షి):**
భారతదేశంలో సాగుతున్న పాలన మోడీది కాదని కేడీల పరిపాలనాని సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సహాయ కార్యదర్శి గౌని నాగేశ్వరరావు అన్నారు ఢిల్లీ కేంద్రంగా అక్రమ అరెస్టులు రైళ్ల రద్దును సోషల్ మీడియా బందును నిరసిస్తూ సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా ఈరోజు కొత్తగూడెం ఐటిఐ వద్ద జరిగిన నిరసన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఎన్నికల ప్రధాన అధికారి జ్ఞానేష్ కుమార్ ఏకగ్రీవ నిర్ణయాలతో 15 కోట్ల ఓట్లు నష్టపోయారని అనేక రాష్ట్రాలలో పరిపాలన తారుమారు చేశారని 15 కోట్ల ఓట్లు అంటే ఒక దేశం లాంటిదేనని ఆయన అన్నారు. ముగ్గురితో కూడిన కమిటీలో జ్ఞానేష్ కుమార్ ఏకాభిప్రాయం తీసుకోవడం ఫామ్ 06 ఫామ్ 07 తీసుకురావడంలో ఆయన అంతేరేమిటో మనకు అర్థం కావాలి ఈ రోజు దాదాపు 7 నుంచి 8 కోట్ల వరకు 20 నుంచి 30 సంవత్సరాల యువకుల ఓట్లు ప్రశ్నించే గొంతుకుల ఓట్లు తీసివేశారు అంటే జంజీ లాంటి ఉద్యమాలను అలసడం కోసం యువకులను పోరాటాల్లోకి రానివ్వకుండా పరిపాలనలోకి ఓటు రానివ్వకుండా చేయడం కోసమే ఈ కుట్ర జరిగింది. ప్రధానంగా 2023 తర్వాత వచ్చిన జెన్జీ ఉద్యమాల్లో ఫలితమే ఈ 2001 తాతల ముత్తాతల కుటుంబాల వివరాలని వారన్నారు. దీంట్లో మోడీ అమిత్ షా జ్ఞానేష్ కుమార్ కుట్ర ఉన్నదని మోడీ పాలనలో ప్రజాస్వామిక విలువలు, రాజ్యాంగ హక్కులు కాపాడుకోవడానికి ఢిల్లీ జంతర్ మంతర్ వద్ద జరిగే నిరసన కు విద్యార్థులు యువకులు ప్రజలను వెళ్లకుండా అడుగడుగునా అడ్డుకున్న మోడీ నిరంకుశత్వాన్ని నిరసిస్తూ, ఓటు చోర్ జ్ఞానేశ్వర్ ను సీఇసీ నుండి తొలగించాలని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ కొత్తగూడెంలోని ఐటిఐ దగ్గర జరిగిన నిరసన కార్యక్రమంలో ఐ ఎఫ్ టి యు ఏరియా కార్యదర్శి సంజు ఐటిఐ కార్యదర్శి వెంకన్న ఓబి అధ్యక్షులు అశోక్ తాతారావు రమేష్ కోటి శరత్ అవినాష్ తదితరులు పాల్గొన్నారు.

# పెద్దల ఆశయాలకు ఘన నివాళి ప్రజాసేవకు సముచిత గౌరవం

### మాజీ మంత్రి వెంకట్ రెడ్డి విగ్రహానికి నివాళులర్పించిన ఎమ్మెల్యే కోరం కనకయ్య



**కామేపల్లి,అక్టోబర్ 10 (జనంసాక్షి):**
కాంగ్రెస్ పార్టీ పెద్దల ఆశలకు ఘన నివాళి ప్రజా సేవకు సముచిత గౌరవం ఇస్తూ ఖమ్మం?నల్గొండ? వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి ని ప్రకటించిందని ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య అన్నారు.శనివారం మండలంలోని లింగాల సెంటర్‌లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ మంత్రి స్వర్గీయ రాంరెడ్డి వెంకటరెడ్డి విగ్రహానికి పూలమాల వేశారు. ఈ సందర్భంగా దివంగత నేత రాంరెడ్డి వెంకటరెడ్డి ప్రజాసేవను స్మరించుకుంటూ ఘనంగా నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గుజ్జర్లపూడి రాంబాబు,కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు టి శివయ్య సొసైటీ చైర్మన్ హనుమంతరావు పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు అభిమానులు కార్యకర్తలు అనుబంధ సంఘాలను నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వాసవి క్లబ్ జిల్లా గవర్నర్ ఎన్నికల అధికారిగా కొత్త వెంకటేశ్వరరావు నియామకం



**ఖమ్మం , అక్టోబర్ 10 (జనంసాక్షి)**
ఖమ్మం 2027 సంవత్సరానికి ఉమ్మడి ఖమ్మం జిల్లా డిస్ట్రిక్ట్ ఎ106ం వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ గవర్నర్ ఎన్నికల అధికారిగా ప్రముఖ సీనియర్ న్యాయవాది, వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ డైరెక్టర్ వాసువియన్ గోల్డెన్ స్టార్ కొత్త వెంకటేశ్వరరావును అంతర్జాతీయ అధ్యక్షుడు వాసువియన్ సిద్ధ సూర్యప్రకాష్ రావు నియమించారు. ఈ సందర్భంగా నియామక పత్రాన్ని అందజేశారు. ఎన్నికల నిర్వహణ కోసం జిల్లాకు చెందిన ఎనిమిది మంది ఐఈసీ అధికారులను కమిటీ సభ్యులుగా నియమించారు. ఎన్నికల విధివిధానాలు, నామినేషన్లు, ఎన్నికల తేదీ ఖరారు తదితర అంశాలపై చర్చించేందుకు అక్టోబర్ 11న సాయంత్రం 6 గంటలకు పొట్టి శ్రీరాములు రోడ్డులోని కొత్త వెంకటేశ్వరరావు కార్యాలయంలో ఎన్నికల కమిటీ సమావేశం నిర్వహించనున్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని అర్హులైన వాసవి క్లబ్ సభ్యులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.
కొత్త వెంకటేశ్వరరావు నియామకం పట్ల వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ జోన్ చైర్మన్ పసుమర్తి రామ్మోహన్ రావు , వాసవి క్లబ్ ఖమ్మం అధ్యక్షుడు పసుమర్తి శ్రీనివాసరావు, కార్యదర్శి వెచ్చా కృష్ణమోహన్, కోశాధికారి బూర్గుల యశ్వంత్, వాసవి క్లబ్ గాంధీ చౌక్ అధ్యక్షురాలు బోనగిరి సురేఖ, కార్యదర్శులు వేముల లత, ధనారపు భవాని హర్షం వ్యక్తం చేశారు.

## జీపీ కార్మికుల సంఘం పాల్వంచ మండల ప్రథమ మహాసభ విజయవంతం

### అధ్యక్ష కార్యదర్శులుగా ఏకగ్రీవంగా ఎన్నికైన ఎల్. బాలకృష్ణ, కె.రామకృష్ణ

**కొత్తగూడెం క్రైమ్, అక్టోబర్ ( జనం సాక్షి):**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండల పరిధిలోని 36 పంచాయతీల జి పి కార్మికుల సంఘం మండల ప్రథమ మహాసభ పాల్వంచ సి ఆర్ భవన్ సిపిఐ కార్యాలయంలో శనివారం విజయవంతంగా నిర్వహించబడింది. ఈ మహాసభకు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసనసభ్యులు కామ్రేడ్ కూనంనేని సాంబశివరావు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు కామ్రేడ్ ముత్యాల విశ్వనాథంఏఐటియుసి రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ నరాటి ప్రసాద్ లు ముఖ్య అతిథులుగా హాజరైనారు.సభ అనంతరం 37 మందితో నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది.కమిటీ గౌరవ అధ్యక్షుడిగా గుగులోత్ లింబనాయక్ అధ్యక్షుడిగా లింగంపల్లి బాలకృష్ణ కార్యదర్శిగా కల్తి రామకృష్ణఉపాధ్యక్షులుగా ఠాకూర్ మమత, బోడ బద్రు, వంక సురేష్, అప్పోజి నాగ వినయ్.సహాయ కార్యదర్శులుగా ఇట్టి బోయిన శ్రీకాంత్, తట్టుకుల వెంకటేశ్వర్లు, మేక శ్రీను, ముఖ్య సలహాదారుగా చెంచలపురి శ్రీనివాస్కోశాధికారిగా భోగి వెంకన్న లు ఏకగ్రీవంగా ఎన్నికైనారు. ఈ మహాసభ లోవ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కామ్రేడ్ వీసంశెట్టి పూర్ణచంద్రరావు. సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి కామ్రేడ్ ఉప్పు శెట్టి రాహుల్.
గ్రామపంచాయతీ కార్మికుల సంఘం జిల్లా అధ్యక్షుడు కామ్రేడ్ యూషఫ్.ఏఐటీయూసీ జిల్లా నాయకులు కామ్రేడ్ అన్నారపు వెంకటేశ్వర్లుఏఐటీయూసీ పాల్వంచ మండల, పట్టణ కార్యదర్శి కామ్రేడ్ ఇట్టి వెంకట్రావుప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి కామ్రేడ్ నిమ్మల రాంబాబు రైతు సంఘం జిల్లా నాయకుడు వైఎస్ గిరి తదితరులు పాల్గొన్నారు.





దసరా నవరాత్రి ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో శాంతియుతంగా జరుపుకోవాలని సీఐ నవీన్ కుమార్, ఎస్ఐ అజ్మీర రమేష్ లు నిర్వాహక కమిటీ సభ్యులకు తెలిపారు. ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో స్థానిక వాసవీమాత ఆలయంలో నిర్వహిస్తున్న ఉత్సవాలకు సంబంధించిన ఆహ్వాన పత్రికను సంఘం సభ్యులు శనివారం సీఐ, ఎస్సైలకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ట్రాఫిక్ కు అంతరాయం కలుగకుండా చూడాలని తెలిపారు. ఆర్యవైశ్య సంఘం పట్టణాధ్యక్షుడు ఊరె జనార్ధన్, ప్రధాన కార్యదర్శి దాచేపల్లి వెంకటేశ్వర్లు, కోశాధికారి కొత్త వెంకటేశ్వర్లు, ఆర్గనైజింగ్ సెక్రటరీ దొడ్డి సుధాకర్, వీరమల్ల వెంకటయ్య, మిర్యాల శ్రీనివాస్, జూలూరు శంకర్, దుండిగళ్ల అశోక్ తదితరులున్నారు.

జనంసాక్షి, కొండమల్లేపల్లి

## దసరా ఉత్సవాలు ప్రశాంతంగా జరుపుకోవాలి సర్పంచ్ పసునూరి యుగేందర్ రెడ్డి



**కొండమల్లేపల్లి, అక్టోబర్ 10 (జనంసాక్షి):**
కొండమల్లేపల్లి పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో నిర్వహించే బతుకమ్మ, దసరా నవరాత్రి వేడుకలలో పాల్గొనాలని ఆర్యవైశ్య సంఘం ప్రతినిధులు స్థానిక సర్పంచ్ పసునూరి యుగేందర్ రెడ్డి, ఉపసర్పంచ్ కొడిదల వెంకటయ్యలను సంయుక్తంగా ఆహ్వానించారు. అనంతరం దేవీ నవరాత్రుల ఉత్సవాల ఆహ్వాన పత్రికను వారికి అందించారు. అనంతరం సర్పంచ్ పసునూరి యుగేందర్ రెడ్డి మాట్లాడుతూ కొండమల్లేపల్లి గ్రామపంచాయతీ పరిధిలో దసరా నవరాత్రి ఉత్సవాలు ప్రశాంతంగా జరుపుకోవాలని అయన తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసు శాఖ సూచనలు పాటిస్తూ భక్తిశ్రద్ధలతో నవరాత్రి వేడుకలు నిర్వహించుకోవాలన్నారు. దసరా వేడుకలలో ప్రజలకు ఎలాంటి సమస్యలున్నా తన దృష్టికి నేరుగా తేవాలని సూచించారు. సమస్యలు ఏమైనా ఉంటే వెంటనే పరిష్కరించే ప్రయత్నం చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం పట్టణాధ్యక్షుడు ఊరె జనార్ధన్, ప్రధాన కార్యదర్శి దాచేపల్లి వెంకటేశ్వర్లు, కోశాధికారి కొత్త వెంకటేశ్వర్లు, ఆర్గనైజింగ్ సెక్రటరీ దొడ్డి సుధాకర్, వీరమల్ల వెంకటయ్య, మిర్యాల శ్రీనివాస్, జూలూరు శంకర్, దుండిగళ్ల అశోక్, చెట్లపల్లి శ్రీనివాస్, బూరుగు హరి ప్రసాద్, పాంపాటి శ్రీధర్, దొడ్డి సుధాకర్, కామిశెట్టి శేఖర్, విడియాల రామయ్య, శంకర్, తాటిశెట్టి కిరణ్, గౌరు వెంకటేశ్వర్లు తదితరులున్నారు.

## ఆటపాటలతో సందడిగా బతుకమ్మ వేడుకలు

**వలిగొండ, అక్టోబర్ 10( జనంసాక్షి)**
మండలంలోని సాయినగర్ కాలనీలో బతుకమ్మ పండుగను మహిళలు ఉత్సాహంగా జరుపుకున్నారు. పూలతో అందంగా అలంకరించిన బతుకమ్మల చుట్టూ చేరి సంప్రదాయ పాటలు పాడుతూ ఆటపాటలతో సందడి చేశారు. మహిళలంతా కలిసికట్టుగా పాల్గొని పండుగ వేడుకలను ఘనంగా నిర్వహించారు. కాలనీలో బతుకమ్మ సంబరాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.





## ఘనంగా ఎంగిలిపూల బతుకమ్మ వేడుకలు

**నూతనకల్ అక్టోబర్ 10( జనంసాక్షి)**
తెలంగాణ రాష్ట్ర సంస్కృతి సాంప్రదాయాలకు నిలయంగా రాష్ట్ర పండుగగా గుర్తింపు పొందిన బతుకమ్మ పండుగ ఆశ్వయుజ మాసంలో జరుపుకుంటారు.తంగేడు గునుగు బంతి చామంతి పూలతో బతుకమ్మని పేర్చి పసుపుతో గౌరమ్మని చేసి గౌరీ దేవిని కొలుస్తూ పాటలు పాడుతూ బతుకమ్మ పండుగ సంబరాలను ఘనంగా నిర్వహిస్తారు.శనివారం లింగంపల్లి గ్రామంలో మహిళలు యువతులు ఎంగిలిపూల బతుకమ్మను ఘనంగా నిర్వహించారు.మండల వ్యాప్తంగా ఎంగిలిపూల బతుకమ్మతో పండగ ప్రారంభం కాగా 9 రోజులు రోజుకొక్క నైవేద్యంతో గౌరీ దేవిని పూజిస్తారు.మహిళలు యువతులు బతుకమ్మను పేర్చి బతుకమ్మ పాటలు పాడుతూ తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలు ఉట్టిపడేలా పల్లె పట్టణం తేడా లేకుండా అన్ని ప్రాంతాలలో మొదటిరోజు బతుకమ్మను ఘనంగా నిర్వహించారు.తీరొక్క పూలతో చేసిన బతుకమ్మను చెరువులు కుంటలు వాగులలో నిమజ్జనం చేయడం వలన నీటి శుద్ధి జరిగి పాడి పంటలు బాగా పండుతాయి అని పెద్దలు చెప్తున్నారు.

## అభయ ఆంజనేయ స్వామి ఆలయ అభివృద్ధికి రూ.1.30 లక్షల విరాళం

**చిలుకూరు అక్టోబర్ 10(జనంసాక్షి):**
మండల కేంద్రంలోని కాలువోడ్డులో ఉన్న శ్రీ అభయ ఆంజనేయ స్వామి దేవాలయ అభివృద్ధికి రూ.1.30 లక్షల విరాళాన్ని అందజేశారు. సంక్రాంతి శ్రీనివాసరావు జ్ఞాపకార్థం ఆయన కుటుంబ సభ్యులు ఈ విరాళాన్ని ఆలయ అభివృద్ధి కోసం అందించారు.ఈ సందర్భంగా శ్రీనివాసరావు సతీమణి కళావతి, కుమార్తెలు శ్రీలత, రాజీవ్, అనిత, శ్రీనివాస్ రావులు ఆలయ చైర్మన్ కొడారి వెంకటేశ్వర్లు, అర్చకులు సీహెచ్ ఆచార్యకు నగదును అందజేశారు. ఆలయ అభివృద్ధికి తమ వంతు సహకారంగా విరాళం అందించడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు.



## ఘనంగా ఎంగిలి పూల బతుకమ్మ వేడుకలు



**నేరేడుచర్ల అక్టోబర్ 10 (జనంసాక్షి):**
తెలంగాణ ఆడబిడ్డల ఆత్మగౌరవానికి, ప్రకృతి ఆరాధనకు ప్రతీక అయిన బతుకమ్మ పండుగ వేడుకలు శనివారం ఎంగిలి పూల బతుకమ్మతో ఘనంగా ప్రారంభమయ్యాయి.. పట్టణంలో విజయదుర్గ ఆలయంలో, రామాపురం రామాలయం వద్ద, విద్యానగర్ రామాలయం వద్ద,మండలంలో పలు గ్రామాల్లో మహిళలు,చిన్నారులు సాంప్రదాయ పట్టు వస్త్రధారణతో, రంగు రంగుల పూలతో పేర్చిన బతుకమ్మలను ఒకచోట చేర్చి పూజలు చేశారు.మహిళలు బతుకమ్మ ఆట పాటలతో కోలాటాలతో ఉత్సాహంగా నృత్యం చేశారు. చిన్నారులు బతుకమ్మలను ఎత్తుకొని సంబర పడ్డారు.తొమ్మిది రోజుల పాటు జరిగే ఈ పూల పండుగకు మహాలయ అమావాస్య నాడు నాంది పలికారు.ఉదయం నుండే మహిళలు తంగేడు, గునుగు,బంతి, చేమంతి, సీతమ్మ జడలతో రంగురంగుల బతుకమ్మలను పేర్చారు.నువ్వులు, బియ్యం పిండితో చేసిన నైవేద్యాన్ని అమ్మవారికి సమర్పించారు. అనంతరం చెరువులలో, కుంటల్లో కాలువలలో తాము తీసుకొచ్చిన బతుకమ్మలను నిమజ్జనం చేశారు.



## పూల పండగతో మెరిసిన పరగణా వైభవంగా ప్రారంభమైన బతుకమ్మ సంబరాలు

**మాడుగులపల్లి, అక్టోబర్ 10 ( జనం సాక్షి):**
తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలకు నిలువెత్తు రూపమైన బతుకమ్మ సంబరాలు మండల వ్యాప్తంగా అత్యంత వైభవంగా, కోలాహలంగా ప్రారంభమయ్యాయి ఎంగిలిపూల బతుకమ్మతో మొదలైన ఈ నవరాత్ర్యుత్సవాల్లో భాగంగా మండలంలోని ప్రతి గ్రామం రంగురంగుల పూల పరిమళాలతో శోభాయమానంగా మారింది

**గ్రామాల్లో పండుగ శోభ**

ఉదయం నుంచే ఆయా గ్రామాల ప్రజలు, యువకులు, చిన్నారులు సమీపంలోని అడవులు, చేలు, వాగుల వెంబడి తిరిగి గునుగు, తంగేడు, కట్ల, చామంతి, గులాబీ, బంతి తదితర రకాల పూలను సేకరించారు సాయంత్రం వేళల్లో ఇళ్ల ముందు ఆడపడుచులు అత్యంత శ్రద్ధాసక్తులతో బతుకమ్మలను కమనీయంగా పేరుగార్చారు.

**గోపురంలా పేరుచి... కోలాటాల జోరు**

సాయంత్రం 5 గంటల సమయంలో గ్రామాలలోని ప్రధాన చౌరస్తాలు, చెరువు గట్లు, ఆలయ ప్రాంగణాలకు బతుకమ్మలను తీసుకెళ్లి చుట్టూ చేరిన మహిళలు బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో గౌరమ్మ నీవు ఉయ్యాలో అంటూ భక్తిశ్రద్ధలతో పాటలు పాడారు ఒకరినొకరు కలుసుకుని సుఖసంతోషాలను పంచుకుంటూ జానపద గేయాలకు అనుగుణంగా ఆడుపాడారు కోలాటాలు, చప్పట్ల చప్పుడుతో మండల పరిధిలోని వీధులన్నీ మారుమోగిపోయాయి

**అధికారులు, ప్రజాప్రతినిధుల శుభాకాంక్షలు**

ఈ సందర్భంగా మండల ప్రజాప్రతినిధులు, అధికారులు మాట్లాడుతూ ఆడపడుచులందరికీ బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలిపారు మండలంలోని చెరువులు, కుంటల వద్ద ఎలాంటి అసౌకర్యం కలగకుండా విద్యుత్ దీపాలు, తాగునీరు, పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసినట్లు అధికారులు వెల్లడించారు.స్థానిక పోలీసు శాఖ ఆధ్వర్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా బతుకమ్మ ఘాట్ల వద్ద గట్టి భద్రతా చర్యలు చేపట్టారు ప్రశాంత వాతావరణంలో, ఆనందోత్సాహాల మధ్య పండుగను జరుపుకోవాలని మండల ప్రజలను కోరారు.

## వివేకానందాస్ డివైన్ మోడల్ స్కూల్‌లో వైభవంగా బతుకమ్మ సంబరాలు

**రామన్నపేట, అక్టోబర్ 10 (జనంసాక్షి):**
మండల కేంద్రంలోని వివేకానందాస్ డివైన్ మోడల్ స్కూల్‌లో శనివారం తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీక అయిన బతుకమ్మ వేడుకలు కన్నులపండువగా నిర్వహించారు. ఈ వేడుకలకు పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థినులు రకరకాల రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చి పాఠశాల ఆవరణను సుందరంగా అలంక రించారు. ఈ సంబరాలకు ముఖ్య అతిథిగా కేతపల్లి మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ మమత హాజరై మాట్లాడుతూ "తెలంగాణ ప్రాచీన సంస్కృతికి, ఆడపడుచుల ఆత్మగౌరవానికి బతుకమ్మ పండుగ నిదర్శనం. ప్రకృతిని పూజించే ఏకైక పండుగ బతుకమ్మ అని, విద్యార్థులకు చిన్ననాటి నుంచే మన సంస్కృతి, సాంప్రదాయాల పట్ల అవగాహన కల్పించడం అభినందనీయం" అని కొనియాడారు. పాఠశాల వ్యవస్థాపకుడు తిరుగుడు మల్లికార్జున్ మాట్లాడుతూ "విద్యార్థుల్లో చదువుతో పాటు మన సాంస్కృతిక విలువలను పెంపొందించేందుకు పాఠశాలలో ఇటువంటి వేడుకలను ప్రతి ఏటా ఉత్సాహంగా నిర్వహిస్తున్నాం" అని తెలిపారు. అనంతరం విద్యార్థినులు, ఉపాధ్యాయులు తీరొక్క పూలతో తయారు చేసిన బతుకమ్మల చుట్టూ చేరి బతుకమ్మ పాటలు పాడుతూ, కోలాటాలు ఆడుతూ ఉత్సాహంగా వేడుకలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో



ప్రిన్సిపాల్ మల్లేష్, వైస్ ప్రిన్సిపాల్ అస్మా, పాఠశాల ఉపాధ్యాయులు సుధారాణి, అనిత,రాజేశ్వరి సునీత, శాంతి,రేష్మ, సింధు,సాహితి ,సరిత, ధనలక్ష్మి, నాగరాణి, వి.మమత, అంజలి,గాయత్రి,ఉమా,మాధవి, ఎం.పావని,ఉమా, ఉమా భారతి, శోభ, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## వైభవంగా ఎంగిలిపువ్వు బతుకమ్మ వేడుకలు

**జాజిరెడ్డిగూడెం మండల (జనంసాక్షి):**
మండల వ్యాప్తంగా ఎంగిలిపువ్వు బతుకమ్మ వేడుకలను మహిళలు శనివారం వైభవంగా జరుపుకున్నారు. అన్ని గ్రామాల్లో గ్రామ పంచాయతీల ఆధ్వర్యంలో సర్పంచ్‌లు బతుకమ్మ వేదికల వద్ద తగు ఏర్పాట్లు చేశారు. ఈ వేడుకల్లో సర్పంచ్‌లు, వార్డు సభ్యులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.





## మహాలయ అమావాస్య సందర్భంగా అల్పాహారం పంపిణి

**సూర్యాపేట (జనంసాక్షి):**
అఖిల భారతీయ అయ్యప్ప ధర్మ ప్రచార సభ రాష్ట్ర ఉపాధ్యక్షులు రంగు ముత్యంరాజు గురుస్వామి ఆధ్వర్యంలో మహాలయ అమావాస్య పురస్కరించుకొని శనివారం పట్టణం లో అల్పాహారం పంపిణి చేశారు. పట్టణంలోని వివిధ చౌరస్తాలలో ఉంటున్న అనాథలకు, వ్యాపార నిమిత్తం పట్టణానికి వచ్చిన వారికి అల్పాహారం పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహాలయ పక్షంలో పితృదేవత పూజ ఎంతో విశిష్టమైనదని, గతించిన పితృదేవతలను తలుచుకొని వారి పేరున దానధర్మాలు అన్నదానాలు నిర్వహిస్తే అందరికి మంచి జరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో రంగు సాయిప్రీతి, మణిదీప్తి తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా జిల్లాల దశాబ్ది ఉత్సవాలు

### 2కె రన్ లో పాల్గొన్న పార్టీ నాయకులు, కార్యకర్తలు

**సూర్యాపేట (జనంసాక్షి):**
తెలంగాణ రాష్ట్రంలో కొత్త జిల్లాలు ఏర్పడి పదేళ్లు పూర్తవుతున్న సందర్భంగా భారత రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో శనివారం జిల్లా కేంద్రంలో జిల్లాల దశాబ్ది ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ ఉత్సవాలలో భాగంగా సద్దుల చెరువు మినీ ట్యాంక్ బండ్ నుండి కొత్త బస్టాండ్ వరకు 2 కె రన్ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉత్సాహంగా పాల్గొని మాజీ సీఎం కేసీఆర్ కు ధన్యవాదాలు తెలిపారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యేలు గాదరి కిషోర్ కుమార్, బొల్లం మల్లయ్య యాదవ్, పార్టీ జిల్లా అధ్యక్షులు,మాజీ రాజ్యసభ ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్, మాజీ జడ్పి చైర్ పర్సన్ గుజ్జ దీపిక యుగేందర్, హుజూర్ నగర్ నియోజకవర్గ పార్టీ ఇంచార్జి నరసింహారెడ్డి మాట్లాడుతూ సూర్యాపేట జిల్లాగా ఏర్పాటైన తర్వాత మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్ రెడ్డి నేతృత్వంలో ఊహకందని విధంగా సూర్యాపేట జిల్లా అభివృద్ధి జరిగిందన్నారు.జిల్లా కలెక్టరేట్, ఎస్పీ ఆఫీస్, మెడికల్ కళాశాల,మినీ ట్యాంక్ బండ్, ఇంటిగ్రేటెడ్ మార్కెట్, ఎస్సారెస్పీ జలాలు , గురుకులాలు వంటి అభివృద్ధి కార్యక్రమాలతో సూర్యాపేట నియోజకవర్గం లో కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు



జరిగాయన్నారు. ముందుచూపుతో మాజీ సీఎం కేసీఆర్ ఏర్పాటు చేసిన కొత్త జిల్లాలు అభివృద్ధికి ముఖద్వారాలుగా నిలిచాయని కొనియాడారు. ముఖ్యంగా సూర్యాపేట జిల్లాలో అద్భుతమైన అభివృద్ధి జరిగిందని కొనియాడారు.పాలన ప్రజల ముంగిటకు వచ్చిందని, కంటి ముందు అధికారి, ఇంటి ముందు అభివృద్ధితో నూతన జిల్లాలలో సమ్మిళిత అభివృద్ధి జరిగిందన్నారు.ఏ చిన్న సమస్య వచ్చినా కలెక్టర్ స్థాయి అధికారి ప్రజల వద్దకు వచ్చారని అన్నారు.జిల్లాలలో ఎస్పీల నియామకంతో క్రైం రేట్ తగ్గిందని తెలిపారు.జిల్లాలో తలసరి ఆదాయం పెరిగిందని తెలిపారు.అధికార వికేంద్రీకరణ తో అట్టడుగు వర్గాల ప్రజలకు సంక్షేమ అభివృద్ధి ఫలాలు అందాయని అన్నారు. ఇవన్నీ సీఎం రేవంత్ రెడ్డికి అర్థం కావని, ఎంతసేపు వ్యక్తిగత ఆరోపణల మీదనే ధ్యాస ఉందని విమర్శించారు. నూతన జిల్లాల ఏర్పాటు అనేది నవ శకానికి నాంది పలికిందని, తెలంగాణ రాష్ట్రం దేశానికే ఆదర్శంగా నిలిచిందని కొనియాడారు. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో తమ పార్టీదే విజయం అన్నారు.ఈ కార్యక్రమానికి జిల్లాలోని అన్ని నియోజకవర్గాల నుండి పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వై.వెంకటేశ్వర్లు, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్ గౌడ్, మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ పెరుమాళ్ళ అన్నపూర్ణ, మాజీ జడ్పీ వైస్ చైర్మన్ గోపగాని వెంకటనారాయణ, రాష్ట్ర నాయకులు గండూరి ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## చండూరులో ఘనంగా ఎంగిలిపూల బతుకమ్మ వేడుకలు

### మున్సిపల్ చైర్మన్ ఆధ్వర్యంలో తరలివచ్చిన ప్రజలు..

**చండూరు, అక్టోబర్ 10 (జనంసాక్షి)**
తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ సంబరాలు చండూరు మున్సిపాలిటీ పరిధిలో అత్యంత వైభవంగా ప్రారంభమయ్యాయి.



పెత్తర అమావాస్యను పురస్కరించుకుని పట్టణంలోని మహిళలు మొదటి రోజు ఎంగిలిపూల బతుకమ్మ వేడుకలను అత్యంత భక్తిశ్రద్ధలతో, ఉత్సాహంగా నిర్వహించారు. గునుగు, తంగేడు, కట్ల, బంతి, చామంతి వంటి విభిన్న రకాల పూలతో తీరొక్క రీతిలో బతుకమ్మలను తీర్చిదిద్దిన మహిళలు, పట్టణంలోని ప్రధాన కూడళ్లు, దేవాలయ ప్రాంగణాలకు తరలివచ్చారు. సంప్రదాయ వస్త్రధారణతో తరలివచ్చిన మహిళలు, యువతులు బతుకమ్మల చుట్టూ తిరుగుతూ లయబద్ధంగా చప్పట్లు కొడుతూ, జానపద పాటలు పాడుతూ.. సందడి చేశారు.ఈ వేడుకల్లో చండూరు మున్సిపల్ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు, వైస్ చైర్మన్, మున్సిపల్ కౌన్సిలర్లు మరియు పాలక వర్గ సభ్యులు పాల్గొని పట్టణ ప్రజలకు బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ... ఆడపడుచుల ఆత్మగౌరవ ప్రతీక అయిన బతుకమ్మ పండుగను పట్టణ ప్రజలంతా కలిసికట్టుగా, శాంతియుతంగా జరుపుకోవడం ఎంతో ఆనందదాయకమని పేర్కొన్నారు. పట్టణంలో వేడుకలు సజావుగా సాగేందుకు మున్సిపల్ యంత్రాంగం తరపున పారిశుద్ధ్యం, విద్యుత్ దీపాలు, తాగునీరు వంటి అన్ని మౌలిక వసతులను సమకూర్చినట్లు వివరించారు.అనంతరం మహిళలందరూ స్థానిక చెరువులు, జలాశయాల వద్దకు ఊరేగింపుగా వెళ్లి భక్తిప్రపత్తులతో బతుకమ్మలను నిమజ్జనం చేసి, వాయనాలు ఇచ్చిపుచ్చుకున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ పాలక వర్గ ప్రతినిధులతో పాటు వార్డు కౌన్సిలర్లు, నాయకులు, పట్టణ ప్రముఖులు, పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

# చౌటుప్పల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ నూతన కమిటీ ప్రకటన

- మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సిఫారసుతో కమిటీ ఏర్పాటు
- కమిటీని ఆమోదించిన డీసీసీ అధ్యక్షులు, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య
- మున్సిపాలిటీ కాంగ్రెస్ అధ్యక్షులు కాసర్ల శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో నూతన కార్యవర్గ సమావేశం



**చౌటుప్పల్, అక్టోబర్ 10(జనంసాక్షి)**
మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సిఫారసు మేరకు చౌటుప్పల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పూర్తి స్థాయి నూతన కమిటీని శనివారం జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసిసి) అధ్యక్షులు,ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య ఆమోదించి అధికారికంగా ప్రకటించారు. ఈ సందర్భంగా చౌటుప్పల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ కమిటీ ఏర్పాటుకు పూర్తి స్థాయిలో సహకరించిన మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి నూతన కార్యవర్గం ప్రత్యేక ధన్యవాదాలు తెలిపింది.

**ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో నూతన కార్యవర్గ సమావేశం:**
కమిటీ ప్రకటన అనంతరం చౌటుప్పల్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మున్సిపాలిటీ నూతన కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం చౌటుప్పల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ నూతన అధ్యక్షులు కాసర్ల శ్రీనివాసరెడ్డి అధ్యక్షతన జరిగింది. పార్టీ బలోపేతానికి, ప్రజా సమస్యల పరిష్కారానికి నూతన కార్యవర్గం సమిష్టిగా కృషి చేయాలని ఈ సందర్భంగా తీర్మానించారు.

**ఈ సమావేశంలో నూతన కార్యవర్గ సభ్యులు:**
జనరల్ సెక్రెటరీలు: ఇప్ప వెంకటేష్, ఎర్రగొని లింగస్వామి, ఉపాధ్యక్షులు: అంతటి విజయలక్ష్మి బాలరాజు, బండమిది మల్లేష్, సయ్యద్ వాయుద్దీన్, చెరుకు లింగస్వామి, వర్కాల వెంకట్ కుమార్,స్పోక్ పర్సన్: సామకూర యాదయ్య
సెక్రెటరీలు: గుండెబోయిన మనిత ఐలయ్య యాదవ్, ఓర్సు రాజు, మహమ్మద్ ఫిరోజ్, మట్టుపల్లి యాదగిరి, మాదాని గోపాల్, దోమటి దయాకర్ రెడ్డి, బత్తుల రాజు, జక్కర్తి సుధా, పేరుపల్లి సుమతి తదితరులు పాల్గొన్నారు.

## బూరుగడ్డ ఆలయంలో అమావాస్య అన్నదానం

**హుజూర్ నగర్, అక్టోబర్ 10 (జనంసాక్షి):**
మండలంలోని బూరుగడ్డ గ్రామంలో గల శ్రీ ఆది వరాహ లక్ష్మీ నరసింహ వేణుగోపాల స్వామి ఆలయం లో అమావాస్య సందర్భంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో నాగెళ్ల శంభిరెడ్డి, చైర్మన్ యరగాని భిక్షంగౌడ్, ధర్మకర్తలు యరగాని సతీష్ గౌడ్, బోయిన గంగయ్య, గూడెపు నాగలింగం, అద్దంకి సంధ్య నాగేశ్వరరావు, పిట్టల గురవయ్య, కస్తల శంకర్, అర్చకులు ముడుంబై హరీష్ కుమారాచార్యులు, బత్తిని వెంకన్న, కాసాని వీరనాగేశ్వరరావు, పొదిలా వీరబాబు, సిబ్బంది వై కిరణ్ గౌడ్, వై రమేష్, వై ఉపేందర్, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్‌ను తక్షణమే తొలగించాలి

### టీఎన్టీయూసీ నేత శీతల రోషపతి డిమాండ్



**హుజూర్‌నగర్, అక్టోబర్ 10 (జనంసాక్షి):**
కేంద్ర ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్‌ను తక్షణమే పదవి నుంచి తొలగించాలని టీఎన్టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శీతల రోషపతి శనివారం డిమాండ్ చేశారు. దేశవ్యాప్తంగా ప్రజలు చేస్తున్న ఆందోళనలను అణచివేయడానికి అరెస్టులు, నిర్బంధ చర్యలకు పాల్పడటం సరికాదని అన్నారు. ప్రజల నిరసనలను అణచివేయాలని ప్రయత్నించినంత మాత్రాన అసంతృప్తిని ఆపలేరని పేర్కొన్నారు. ప్రజల ఓట్లను తొలగించే అధికారం ఎవరిచ్చారని ప్రశ్నిస్తూ, దేశవ్యాప్తంగా దాదాపు 20 కోట్ల ఓట్లను తొలగించారన్న ఆరోపణలపై సమగ్ర వివరణ ఇవ్వాలని డిమాండ్ చేశారు.ప్రజాస్వామ్యంలో ప్రతి పౌరుడి ఓటు హక్కు కీలకమని, అర్హులైన ఓటర్ల హక్కును కాపాడాల్సిన బాధ్యత ఎన్నికల కమిషన్‌పై ఉందని అన్నారు.ఈ కార్యక్రమంలో వెంకన్న, రాజేష్, నాగరాజు, నాగమణి, స్వరూప తదితరులు పాల్గొన్నారు.



## అన్నదానంతో ఆకలి తీర్చడం అభినందనీయం

**సూర్యాపేట (జనంసాక్షి):**
అన్నదానంతో ఆకలి తీర్చడం అభినందనీయం అని రాష్ట్ర టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాది అన్నారు.శనివారం మహాలయ పక్ష అమావాస్య పర్వదినాన్ని పురస్కరించుకొని పట్టణంలోని రిలయన్స్ ట్రెండ్స్ ఎదురుగా ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని వారు ప్రారంభించి మాట్లాడారు.స్నేహితులంతా కలిసి అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయం అన్నారు.మహాలయ పక్ష అమావాస్య రోజున చేసే అన్నదానం చాలా ప్రాముఖ్యత కలిగి ఉంటుందన్నారు.ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, కౌన్సిలర్ వెలుగు వెంకన్న,మున్సిపల్ వైస్ చైర్మన్ ఎండీ షఫి వుల్లా, బిఆర్ఎస్ పార్టి రాష్ట్ర నాయకులు గండూరి ప్రకాష్, ఆర్యవైశ్య సంఘం పట్టణ అధ్యక్షులు బెలిదె శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శి బిక్కుమల్ల కృష్ణ , సోమ ప్రవీణ్, డోగుపర్తి ప్రవీణ్, నాయకులు మొరిశెట్టి శ్రీనివాస్, రాచకొండ శ్రీనివాస్, చల్లా లక్ష్మీకాంత్, కక్కిరేణి ప్రసాద్,ముదిరెడ్డి రమణారెడ్డి, పిల్లల రమేష్ నాయుడు, బ్రాహ్మండ్లపల్లి మురళిధర్, తాళ్లపల్లి రామయ్య, పబ్బా ప్రకాష్, కర్నాటి సురేందర్,జూలకంటి నాగరాజు, నిర్వాహకులు గోపారపు రాజు, సుమన్ వెంకన్న, బొల్లం సురేష్, మొరిశెట్టి రాము, చందా రాజశేఖర్, గుడిపాటి రమేష్, బ్లూసీ జానీ, హరీష్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎంగిలి పువ్వు బతుకమ్మ వేడుకలు

**చౌటుప్పల్, అక్టోబర్ 10(జనంసాక్షి)**



మండలంలోని స్వాములవారి లింగోటం గ్రామంలో ఎంగిలి పువ్వు బతుకమ్మ వేడుకలు శనివారం అత్యంత వైభవంగా జరిగాయి. తెలంగాణ సంస్కృతీ సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే ఈ పండుగ మొదటి రోజు కావడంతో గ్రామంలో పండుగ వాతావరణం సంతరించుకుంది. ఉదయాన్నే లేచిన మహిళలు, చిన్నారులు పొలాలు,బావుల వద్దకు వెళ్లి రకరకాల తీరొక్క పూలను సేకరించారు. అనంతరం ఆ పూలన్నింటినీ ఒకచోట చేర్చి,ఎంతో నైపుణ్యంతో అందమైన బతుకమ్మలను తయారు చేశారు. ఏడాదికి ఒకసారి వచ్చే ఈ బతుకమ్మ పండుగ తమకు ఎంతో ప్రత్యేకమైనదని మహిళలు ఆనందం వ్యక్తం చేశారు. సాయంత్రం వేళ మహిళలంతా ఒకచోటికి చేరి, బతుకమ్మల చుట్టూ తిరుగుతూ కోలాటాలు, డీజే పాటల చరుకులతో ఉత్సాహంగా ఆటపాటలు ఆడారు. గ్రామంలోని వీధులన్నీ బతుకమ్మ పాటలతో మారుమోగాయి.

## అఖిల భారత రైతు మహాసభలను జయప్రదం చేయాలి - నాగారపు పాండు

**హుజూర్‌నగర్ రూరల్, అక్టోబర్ 10 (జనంసాక్షి):**
నల్లగొండలో నవంబర్ 15 నుంచి 18 వరకు జరగనున్న అఖిల భారత కిసాన్ సభ (ఏఐకేఎస్) 36వ జాతీయ మహాసభలను విజయవంతం చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నాగారపు పాండు పిలుపునిచ్చారు. శనివారం గోపాలపురంలో ఇంటింటి ప్రచారంలో పాల్గొని మాట్లాడుతూ కరపత్రాలు పంచుతూ విరాళాలు సేకరించాలని, నల్లగొండ బహిరంగ సభకు హుజూర్‌నగర్ ప్రాంతం నుంచి రైతులు అధిక సంఖ్యలో తరలిరావాలని కోరారు. ఈకార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు పల్లె వెంకటరెడ్డి, దుగ్గి బ్రహ్మం, మండల కార్యదర్శి పోసనబోయిన హుస్సేన్, రేపాకుల మురళి, చందాల భిక్షం, సిద్దిల వెంకటయ్య, చేకూరి తిరపయ్య, అన్నపునేని మాధవరావు తదితరులు పాల్గొన్నారు.





## ఘనంగా ఎంగిలిపూల బతుకమ్మ వేడుకలు

**నూతనకల్ అక్టోబర్ 10( జనంసాక్షి)**
తెలంగాణ రాష్ట్ర సంస్కృతి సాంప్రదాయాలకు నిలయంగా రాష్ట్ర పండుగగా గుర్తింపు పొందిన బతుకమ్మ పండుగ ఆశ్వయుజ మాసంలో జరుపుకుంటారు.తంగేడు గునుగు బంతి చామంతి పూలతో బతుకమ్మని పేర్చి పసుపుతో గౌరమ్మని చేసి గౌరీ దేవిని కొలుస్తూ పాటలు పాడుతూ బతుకమ్మ పండుగ సంబరాలను ఘనంగా నిర్వహిస్తారు.శనివారం మండల వ్యాప్తంగా ఎంగిలిపూల బతుకమ్మతో పండగ ప్రారంభం అయి 9 రోజులు రోజుకొక్క నైవేద్యంతో గౌరీ దేవిని పూజిస్తారు.మహిళలు యువతులు బతుకమ్మను పేర్చి బతుకమ్మ పాటలు పాడుతూ తెలంగాణ సంస్కృతి ఉట్టిపడేలా పల్లె పట్టణం తేడా లేకుండా అన్ని ప్రాంతాలలో మొదటిరోజు బతుకమ్మను ఘనంగా నిర్వహించారు.తీరొక్క పూలతో చేసిన బతుకమ్మను చెరువులు కుంటలు వాగులలో నిమజ్జనం చేయడం వలన నీటి శుద్ధి జరిగి పాడి పంటలు బాగా పండుతాయి అని పెద్దలు చెప్తున్నారు.

## ప్రతి ఒక్కరు సేవా భావాన్ని కలిగి ఉండాలి

సూర్యాపేట (జనంసాక్షి):
ప్రతి ఒక్కరు సేవాభావాన్ని కలిగి ఉండాలని అభయ సేవాసమితి సభ్యులు అన్నారు. శనివారం మహాలయ పక్ష అమావాస్య తిథి సందర్భంగా పట్టణంలోని అలంకార్ థియేటర్ రోడ్డులో అభయ సేవా సమితి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా వారుమాట్లాడుతూ అన్ని దానాలలో అన్నదానం గొప్పదని అన్నారు. అన్నదానంతో ఆకలి తీర్చడం వల్ల ఎంతో పుణ్యం లభిస్తుందన్నారు. మహాలయ పక్ష అమావాస్య తిథిన చేసే అన్నదానం చాలా ప్రాముఖ్యతని కలిగి ఉంటుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో అభయ సేవా సమితి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# ఆర్టీఐ అస్త్రానికి చిక్కిన అధికారులు.. చర్యలేవీ?

❑ఆధారాలున్నా జిల్లా యంత్రాంగం మౌనం ఎందుకు? ❑రూ.39,528 ఇంధన వ్యయంపై అంతులేని ప్రశ్నలు ❑366 లీటర్ల పెట్రోల్ ఎక్కడ వినియోగించారు? ❑బైక్‌పై ఎంపీడీవో పర్యటనలు.. కారుకు ఇంధన బిల్లులెలా? ❑గత మూడేళ్ల బిల్లులపైనా సమగ్ర విచారణ జరపాలి!




**మర్రిగూడ, అక్టోబర్ 10 (జనం సాక్షి)**
మర్రిగూడ మండలంలో ప్రభుత్వ నిధులతో చెల్లించినట్లు పేర్కొంటున్న ఇంధన బిల్లుల వ్యవహారం ఇప్పుడు అనేక అనుమానాలకు తావిస్తోంది. సమాచార హక్కు చట్టం ద్వారా లభించిన పత్రాల్లో రూ.19,872, రూ.19,656 చొప్పున రెండు బిల్లులు.. మొత్తం రూ.39,528 వ్యయం.. 366 లీటర్ల పెట్రోల్ వినియోగం నమోదైనట్లు తెలుస్తోంది. ఇంతటి వ్యయానికి సంబంధించిన వాహన వినియోగ వివరాలు ఏమిటి? ఎక్కడ పర్యటించారు? ఎన్ని కిలోమీటర్లు తిరిగారు? అన్న ప్రశ్నలకు అధికారిక రికార్డులతో సమాధానం రావాల్సి ఉంది.

**డీజిల్ వాహనానికి పెట్రోల్ బిల్లులా?**
టీఎస్ 07 ఎఫ్‌వై 2226 వాహనానికి సంబంధించి ఆర్టీఐ పత్రాల్లో వెల్లడైన వివరాలు పలు సందేహాలను లేవనెత్తుతున్నాయి. వాహనం ఇంధన రకం, రిజిస్ట్రేషన్ వివరాలు, బిల్లుల్లో పేర్కొన్న తేదీలు, లీటర్ల సంఖ్యను అసలు పెట్రోల్ బంకు రికార్డులతో సరిపోల్చాల్సిన అవసరం ఉంది. వాహనం డీజిల్‌తో నడిచేదైతే పెట్రోల్ బిల్లులు ఎలా వచ్చాయి? బిల్లుల్లో పొరపాటా? వాహన నంబరు తప్పుగా నమోదైందా? లేక ఇంధనం మరో వాహనానికి వినియోగించారా? అన్నది సమగ్ర విచారణలో తేలాల్సి ఉంది.

**ఆర్సీలో పేరు ఒకరిది.. వివరణ మరొకరా?**
సంబంధిత వాహనం రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్‌లో డీఎల్‌పీవో శంకర్ నాయక్ పేరు ఉన్నట్లు పేర్కొంటున్న నేపథ్యంలో, అధికారిక వాహన్ రికార్డులతో యాజమాన్యాన్ని నిర్ధారించాలి. వాహనానికి, బిల్లులకు సంబంధించి అధికారులు ఇచ్చిన వివరణలో వ్యత్యాసాలుంటే వాటిని రికార్డుల ఆధారంగా స్పష్టం చేయాలి. ఆరోపణలు తప్పయితే ఆధారాలతో వివరణ ఇవ్వాలి.. నిబంధనల ఉల్లంఘన జరిగినట్లు తేలితే బాధ్యులపై చర్యలు తీసుకోవాలి.

**బైక్‌పై పర్యటనలు.. కారుకు బిల్లులు?**
మర్రిగూడ మండలంలో ఎంపీడీవో క్షేత్రస్థాయి పర్యటనలకు ద్విచక్రవాహనాన్ని వినియోగిస్తున్నారని స్థానికులు చెబుతున్నారు. గత మూడేళ్లుగా కారు వినియోగం కనిపించలేదన్నది స్థానికుల వాదన. ఈ నేపథ్యంలో ప్రభుత్వ విధుల కోసం కారును ఎప్పుడు వినియోగించారు? ఏయే గ్రామాలకు వెళ్లారు? పర్యటనలకు సంబంధించిన లాగ్‌బుక్, ఓడోమీటర్ రీడింగులు ఉన్నాయా? ఇందిరమ్మ ఇళ్ల సర్వే పేరుతో వ్యయం చూపించి ఉంటే ఆ సర్వేకు సంబంధించిన ఆధారాలేమిటి? అన్న అంశాలను అధికారులు పరిశీలించాలి.

**గత మూడేళ్ల బిల్లుల లెక్క తేల్చాలి!**
ఒక్క రూ.39,528 వ్యయానికే పరిమితం కాకుండా, ఇదే వాహనానికి గతంలోనూ ప్రభుత్వ నిధుల నుంచి ఇంధన బిల్లులు చెల్లించారా? చెల్లిస్తే ఎన్నిసార్లు? మొత్తం ఎంత? ఏ పనుల కోసం? ఎవరి అనుమతితో చెల్లింపులు జరిగాయి? అన్న వివరాలను బయటపెట్టాలి. బంకు బిల్లులు, వోచర్లు, క్యాష్‌బుక్, చెల్లింపు రికార్డులు, వాహన లాగ్‌బుక్, క్షేత్రస్థాయి పర్యటనల వివరాలను పరస్పరం సరిపోల్చితేనే వాస్తవాలు వెలుగులోకి వస్తాయి.

**వివరణ ఇచ్చారంటే విచారణ ముగిసినట్లేనా?**
ఆర్టీఐ ద్వారా లభించిన పత్రాలకు, జిల్లా అధికారులకు సమర్పించిన వివరణకు మధ్య ఏమైనా వ్యత్యాసాలుంటే వాటిని తేల్చాల్సిన బాధ్యత ఉన్నతాధికారులపై ఉంది. సంబంధిత అధికారి ఇచ్చిన వివరణతోనే వ్యవహారాన్ని ముగిస్తారా? లేక స్వతంత్రంగా రికార్డులను పరిశీలించి నిజానిజాలను నిర్ధారిస్తారా? అన్నది ఇప్పుడు ప్రశ్నార్థకంగా మారింది. ఆరోపణలపై విచారణ జరగకపోతే ప్రభుత్వ నిధుల వినియోగంపై పారదర్శకత ఎలా సాధ్యమవుతుందన్న ప్రశ్నలు వినిపిస్తున్నాయి.

**ప్రశ్నించిన విలేకరిపై ఒత్తిడి ఆరోపణలు**
ఇంధన బిల్లుల వ్యవహారంపై వార్త ప్రచురించిన అనంతరం జనం సాక్షి విలేకరిపై కొందరు ఒత్తిడి, బెదిరింపులకు పాల్పడ్డారన్న ఆరోపణలు వచ్చాయి. వార్తను మార్చాలని ఒత్తిడి తెచ్చినట్లు విలేకరి పేర్కొంటున్నారు. ఈ ఆరోపణలపైనా సంబంధిత అధికారులు విచారణ జరిపి, అవసరమైతే పోలీసుల ద్వారా చర్యలు తీసుకోవాలి. ప్రజా ధన వినియోగంపై ప్రశ్నించడం విలేకరి విధి. ఆరోపణలు నిజమో కాదో తేల్చాల్సింది విచారణ సంస్థలే.

**అవార్డు నల్లగొండకు.. చర్యలపై స్పష్టత ఏదీ?**
సమాచార హక్కు చట్టం అమలులో నల్లగొండ జిల్లాకు రాష్ట్రస్థాయిలో ఉత్తమ అవార్డు లభించడం జిల్లా యంత్రాంగానికి గుర్తింపు. అయితే అదే చట్టం ద్వారా పత్రాలు సేకరించి మర్రిగూడ మండలంలో ఇంధన బిల్లుల వ్యవహారంపై ప్రశ్నలు లేవనెత్తినప్పుడు, వాటిపై విచారణ జరిగిందా? బాధ్యులపై చర్యలు తీసుకున్నారా? అన్న అంశాలపై స్పష్టత రావాల్సి ఉంది. ఒకవైపు ఆర్టీఐ అమలులో అవార్డు.. మరోవైపు ఆర్టీఐ ద్వారా వెలుగులోకి వచ్చిన ఆరోపణలపై చర్యల కోసం ఎదురుచూపులు ఉండటం చర్చనీయాంశంగా మారింది. అవార్డుతో పాటు పారదర్శకత, జవాబుదారీతనం కూడా ఆచరణలో కనిపించాలని ప్రజలు కోరుతున్నారు.

**జిల్లా యంత్రాంగం స్పందించేదెప్పుడు?**
ఆర్టీఐ పత్రాలు అందుబాటులో ఉన్నప్పుడు వాటిని పరిశీలించి వాస్తవాలను వెల్లడించాల్సిన బాధ్యత నల్లగొండ జిల్లా యంత్రాంగంపై ఉంది. ఇంధన బిల్లులు, వాహన యాజమాన్యం, పర్యటన రికార్డులు, చెల్లింపుల వివరాలపై సమగ్ర విచారణ చేపట్టాలి. అవకతవకలు లేవని తేలితే ఆ విషయాన్ని అధికారిక ఆధారాలతో వెల్లడించాలి. నిబంధనల ఉల్లంఘన జరిగినట్లు నిర్ధారణ అయితే బాధ్యులపై చర్యలు తీసుకోవాలి. ఆర్టీఐ పత్రాలు ప్రశ్నలు లేవనెత్తుతున్నా.. వాటికి సమాధానాలు చెప్పాల్సిన అధికారులు ఎప్పుడు స్పందిస్తారు? ప్రభుత్వ నిధుల వినియోగంపై జిల్లా యంత్రాంగం ఎప్పుడు స్పష్టత ఇస్తుంది? అన్నది ప్రజలు కోరుతున్న సమాధానం.

## వెంపటి గ్రామంలో బతుకమ్మ విగ్రహాల ఆవిష్కరణ



**తుంగతుర్తి, అక్టోబర్ 10 (జనంసాక్షి)**
తెలంగాణలో ప్రకృతిని ఆరాధించే సంస్కృతి ఒక్క తెలంగాణలోనే ఉందని గ్రామ సర్పంచ్ తప్పట్ల ఎల్లయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకురాలు దాయం ఝాన్సీ రాజిరెడ్డి అన్నారు.తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను పురస్కరించుకొని మండల పరిధిలోని వెంపటి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకురాలు దాయం ఝాన్సీ రాజిరెడ్డి ఆర్థిక సహకారంతో తన తండ్రి మాజీ సర్పంచ్ దాయం విక్రమ్ రెడ్డి జ్ఞాపకార్థం ఏర్పాటు చేసిన బతుకమ్మ విగ్రహాలను శనివారం ఎంగిలిపూల బతుకమ్మ రోజు గ్రామ సర్పంచ్ ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ ఎల్లయ్య, ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ... తెలంగాణ ఆడపడుచులు అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకునే బతుకమ్మ పండుగ మన సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తుందని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ప్రకృతిని పూజిస్తూ, పూలను దేవతగా కొలిచే బతుకమ్మ పండుగ మహిళల్లో ఐక్యతను పెంపొందించడంతో పాటు తెలంగాణ ఆత్మగౌరవాన్ని చాటుతుందని అన్నారు.బతుకమ్మ పండుగను గ్రామంలోని ప్రజలందరూ కలిసి సంతోషంగా జరుపుకోవాలని, పండుగ ద్వారా గ్రామంలో ఐక్యత, సోదరభావం మరింత బలపడాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ దాసరి మంజుల రామచంద్రు,గ్రామపంచాయతీ వార్డు సభ్యులు, వివిధ పార్టీల నాయకులు గ్రామ ప్రజలు, మహిళలు, యువకులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## జేపిసి జిల్లా సహాయ కార్యదర్శి గా సిర మహేష్



**రామన్నపేట, అక్టోబర్ 10 (జనంసాక్షి):**తెలంగాణ జర్నలిస్టుల జాయింట్ యాక్షన్ కమిటీ (టిజెజెఏసి)యాదాద్రి భువనగిరి జిల్లా ఉపాధ్యక్షుడిగా రామన్నపేట కేంద్రానికి చెందిన అక్షిత న్యూస్ కరస్పాండెంట్ సిర మహేష్ నియమితులయ్యారు. రాష్ట్ర అధ్యక్షుడు తొగరి కరుణాకర్ ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బత్తుల గణేష్ నియామక ఉత్తర్వులు జారీ చేసినట్టు రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ బుంగ చాందిని ఒక ప్రకటనలో తెలియజేశారు. నూతనంగా నియమితులైన సిర మహేష్ తక్షణమే బాధ్యతలు చేపట్టి జేపీసీ నియమ నిబంధనలను పాటిస్తూ క్రమశిక్షణతో పని చేయాలని సంస్థ చేపట్టే కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించాలని సూచించారు. అనంతరం మహేష్ మాట్లాడుతూ జర్నలిస్టుల సంక్షేమం, హక్కులు, సమస్యల పరిష్కారం కోసం జేపీసీ ఆశయాలకు అనుగుణంగా యూనియన్లు, ప్రెస్ క్లబ్ లు, అసోసియేషన్ లు అన్ని వర్గాల జర్నలిస్టు మిత్రులను కలుపుకొని నిరంతరాయంగా కృషి చేస్తూ జేపీసీ ఆశయాలు నెరవేరేవరకు నాకు అప్పగించిన బాధ్యతలను సమర్ధవంతంగా నిర్వర్తిస్తూ నా వంతు సహకారం అందిస్తానని తెలిపారు. తన ఎన్నికకు సహకరించిన జర్నలిస్ట్ మిత్రులకి ధన్యవాదాలు తెలిపారు.

## చౌటుప్పల్‌లో మెరుపు ధర్నాకు అద్భుత స్పందన

● వలిగొండ రోడ్డు జంక్షన్ మార్గం పునరుద్ధరణ! ● ప్రజా సమస్యపై స్పందించిన అధికారులు
● మెరుపు ధర్నాతో కదిలిన యంత్రాంగం ● చెరుకు శివకుమార్ గౌడ్ ఆధ్వర్యంలో విజయవంతమైన పోరాటం



**చౌటుప్పల్, అక్టోబర్ 10(జనంసాక్షి):** చౌటుప్పల్ పట్టణంలో ప్రజా సమస్యలపై రాజీలేని పోరాటానికి తక్షణ సానుకూల స్పందన లభించింది. చౌటుప్పల్ లోని వలిగొండ రోడ్డు జంక్షన్ వద్ద ప్రజలు, వాహన దారులు రాకపోకలు సాగించేందుకు పడుతున్న తీవ్ర ఇబ్బందులను తొలగించాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం రాత్రి చెరుకు శివకుమార్ గౌడ్ స్థానిక ప్రజలతో కలిసి హఠాత్తుగా మెరుపు ధర్నా నిర్వహించారు. రాత్రి వేళలో ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను, సమస్య తీవ్రతను అధికారుల దృష్టికి బలంగా తీసుకెళ్లడంతో యంత్రాంగం వెంటనే కదిలింది. ఉన్నతాధికారులు సానుకూలంగా స్పందించి, వలిగొండ రోడ్డు జంక్షన్ మార్గం పునరుద్ధరణకు తక్షణ చర్యలు చేపట్టారు. దీంతో సదరు మార్గంలో రాకపోకలు మళ్లీ యథావిధిగా సాగుతున్నాయి.ఈ సందర్భంగా స్థానికులు మాట్లాడుతూ.. ప్రజా సమస్యల పరిష్కారం కోసం తక్షణమే స్పందించి, రోడ్డుపైకి వచ్చి పోరాటం చేయడం అభినందనీయమని, శివకుమార్ గౌడ్ చొరవ వల్లే ఈ సమస్య వెంటనే కొలిక్కి వచ్చిందని సంతోషం వ్యక్తం చేశారు.

**అధికారులకు ధన్యవాదాలు:**
రోడ్డు మార్గం పునరుద్ధరణకు తక్షణమే స్పందించి సహకరించిన సంబంధిత అధికారులు, సిబ్బందికి మరియు తనకు అండగా నిలిచిన ప్రతి ఒక్కరికీ చెరుకు శివకుమార్ గౌడ్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. "ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా, ఎల్లప్పుడూ ప్రజల పక్షాన నిలబడి నిరంతరం పోరాడుతాం. ప్రజా ఐక్యతే మన బలం.. ప్రజా సమస్యల పరిష్కారమే మన లక్ష్యం" అని పిలుపునిచ్చారు.

# ఘనంగా నాగార్జునసాగర్ మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ జన్మదిన వేడుకలు

## కేక్ కట్ చేసి, శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపిన బీఆర్ఎస్ నేతలు



**మాడుగులపల్లి, అక్టోబర్ 10 (జనంసాక్షి):** నాగార్జునసాగర్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ కుమార్ జన్మదిన వేడుకలు హాలియా పట్టణంలో అత్యంత ఘనంగా ఉత్సాహభరిత వాతావరణంలో నిర్వహించారు ఈ వేడుకల్లో మాడుగులపల్లి మండల బీఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొని, తమ అభిమాన నాయకునికి ఘనంగా జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా మాడుగులపల్లి మండలానికి గోపాలపురం చెందిన బీఆర్ఎస్ పార్టీ సర్పంచ్ వీరబోయిన నాగరాజు, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ షేక్ ఖాసిం, పార్టీ నాయకులు తవిటి సైదులు, ఆవుల రవి తదితరులు ప్రత్యేకంగా హాలియాకు విచ్చేశారు మాజీ ఎమ్మెల్యే నోముల భగత్‌ను కలిసి శాలువాతో ఘనంగా సత్కరించి, పూలమాలలు అందజేశారు అనంతరం ఆయనతో కేక్ కట్ చేయించి, స్వయంగా కేకు తినిపించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు మాట్లాడుతూ నోముల భగత్ నియోజకవర్గ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ, ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ముందుకు సాగుతున్నారని కొనియాడారు ఆయన ఆయురారోగ్యాలతో, మరిన్ని రాజకీయ విజయాలు సాధించాలని భగవంతుడిని ప్రార్థించారు ఈ కార్యక్రమం లో నియోజకవర్గంలోని పలు గ్రామాల బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఘనంగా బతుకమ్మ సంబరాలు

**సూర్యాపేట(జనంసాక్షి) :** తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ పండుగ అని శ్రీభాష్యం వొకేషనల్ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ లెనిన్ అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని శ్రీభాష్యం వొకేషనల్ జూనియర్ కళాశాలలో బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు నిలువుటద్దం బతుకమ్మ సంబరాలని అన్నారు. బతుకునిచ్చే అమ్మ బతుకమ్మ అని కొనియాడారు. తీరొక్క పూలతో బతుకమ్మలను అలంకరించి పూజలు చేయడం ఆనవాయితీగా వస్తుందన్నారు. తెలంగాణ ఆడపడుచులు అందరూ చిన్న పెద్ద అనే తేడా లేకుండా సంతోషంగా జరుపుకునే పెద్ద పండుగ బతుకమ్మ అని అన్నారు. విద్యార్థులు మన సంస్కృతి సంప్రదాయాలపై అవగాహన పెంచుకోవాలని అన్నారు. రంగు రంగుల పూలతో అందంగా అలంకరించిన బతుకమ్మలతో విద్యార్థినిలు బతుకమ్మ పాటలు పాడుతూ ఆడారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు వీరబాబు, మాన్ సింగ్, రాకేష్, డిఎన్ఆర్, లక్ష్మణ్, సతీష్, ఉదయ్, జగన్, కావేరి, జ్యోత్స్న, సునీత, జ్యోతి, సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా 2కె రన్‌కు బయలుదేరిన హుజూర్‌నగర్ బీఆర్ఎస్ నాయకులు

**హుజూర్‌నగర్, అక్టోబర్ 10 (జనంసాక్షి):** తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ దార్శనికతతో 2016లో 21 కొత్త జిల్లాల ఏర్పాటు, తర్వాత 33 జిల్లాలతో పాలనను ప్రజలకు చేరువ చేశారని, మాజీ మంత్రి జగదీష్ రెడ్డి అభ్యర్థన మేరకు సూర్యాపేట జిల్లా ఏర్పడి పదేళ్లు పూర్తయిన సందర్భంగా నిర్వహిస్తున్న దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా 2కె రన్‌కు హుజూర్‌నగర్ బీఆర్ఎస్ నాయకులు బయలుదేరారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి జగదీష్ రెడ్డి ఆదేశాల మేరకు శనివారం ఉదయం 6 గంటలకు సూర్యాపేటలోని సద్దల చెరువు బతుకమ్మ ఘాట్ నుంచి కొత్త బస్టాండ్ వరకు జరిగే 2కె రన్‌లో పాల్గొనేందుకు హుజూర్‌నగర్ నుంచి నాయకులు తరలివెళ్లారు. మాజీ జెడ్పిటిసి హుజూర్నగర్ నియోజకవర్గ బిఆర్ఎస్ నాయకులు డాక్టర్ కొప్పుల సైదిరెడ్డి, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ జక్కుల నాగేశ్వరరావు, డిసిసిబి మాజీ డైరెక్టర్, కౌన్సిలర్ దొండపాటి అప్పిరెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కడియం వెంకట్ రెడ్డి, పట్టణ మాజీ ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ అమర్ గౌడ్, మున్సిపల్ మాజీ చైర్మన్ చందమల్ల జయ బాబు, సర్పంచ్ మాశెట్టి శ్రీహరి, కౌన్సిలర్ షేక్ హుస్సేన్, నాయకులు షేక్ అలీ, రానీశెట్టి రాము, పత్తిపాటి నాగరాజు, కస్తాల రామకృష్ణ, శీలం నాగరాజు, మల్సూర్ ఆలీ, మల్లేపల్లి నరసింహారావు, వీరమల్ల సుందరయ్య, పిచ్చిరెడ్డి , గోపాల్, శ్రీనివాస్,గోపి, సతీష్, జయంత్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అల్పాహార వితరణ కార్యక్రమం

**తుంగతుర్తి అక్టోబర్ 10 (జనంసాక్షి)**

లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అల్పాహార వితరణ కార్యక్రమం నిర్వహించడం అభినందనీయమని లయన్స్ క్లబ్ జిల్లా వైస్ గవర్నర్ గుడిపూడి వెంకటేశ్వర్లు అన్నారు, శనివారం మండల కేంద్రంలో కీర్తిశేషులు పోలవరపు రాములమ్మ జయంతి పురస్కరించుకొని శివాలయం ఎదుట, ఇంటర్నేషనల్ లైన్స్ క్లబ్ ఆదేశాల మేరకు, అల్పాహార వితరణ కార్యక్రమం ప్రారంభించి మాట్లాడారు లైన్స్ క్లబ్ కుటుంబ సభ్యులు తమ పుట్టినరోజు పెళ్లిరోజు తమ తల్లిదండ్రుల యొక్క జయంతి ,వర్ధంతి దినోత్సవాన్ని పురస్కరించుకొని పేద ప్రజలకు అల్పాహార కార్యక్రమాన్ని చేపట్టాలని కోరారు. పేదవారికి అన్న దానం చేయడం అద్భుతమని, అన్ని దానాల కెల్లా అన్నదానం గొప్పదని వర్ణించారు. ఈ కార్యక్రమంలో జోనల్ చైర్మన్ పాలవరపు సర్వస్వతి సంతోష్, జిల్లా ప్రధాన కార్యదర్శి కొండా లక్ష్మారెడ్డి, తుంగతుర్తి లైన్స్ క్లబ్ అధ్యక్షులు తల్లాడ కేదారి, ప్రధాన కార్యదర్శి గుండ గాని రాము కోశాధికారి ఓరిగంటి శ్రీనివాస్ ఉపాధ్యక్షులు ఎనగందుల శ్రీనివాస్, పులుసు వెంకటనారాయణ గౌడ్ లైన్స్ క్లబ్ కోఆర్డినేటర్లు ఎనగందుల గిరి, ఓరుగంటి సుభాష్, గుండ గాని రాములు గౌడ్, వెంకటేశ్వర్లు గుడిపూడి లక్ష్మణరావు, గ్రామస్తులు పాల్గొన్నారు.





## ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

**జాజిరెడ్డిగూడెం మండల (జనంసాక్షి) :** జాజిరెడ్డిగూడెంలో శనివారం గ్రామ పంచాయతి ఆధ్వర్యంలో నార్కట్‌పల్లి కామినేని ఆసుపత్రి సౌజన్యంతో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు.? ఉచిత వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జాజిరెడ్డిగూడెం సర్పంచ్ బింగి కృష్ణమూర్తి కోరారు. ఈ సందర్భంగా గ్రామస్తులకు వైద్య పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు బొల్లం సైదులు, కీర్తి విజయ, వెంకటేశ్వర్లు, కుంభం సత్యయ్య, యాదగిరి, సోమయ్య, భిక్షం, అంజయ్య, వీరయ్య, రమేష్, సోమక్క, లింగమ్మ, సిబ్బంది సతీష్, రామమూర్తి, భీముడు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎంగిలిపువ్వు బతుకమ్మ వేడుకలు

**○తీరొక్క పూలతో బతుకమ్మలు**

**○బతుకమ్మ పాటలతో హోరెత్తిన గ్రామాలు**

**తుంగతుర్తి అక్టోబర్ 10 (జనంసాక్షి)**

చిత్తు చిత్తుల బొమ్మ శివుని ముద్దుల గుమ్మ.. అందాల బొమ్మ దొరికినమ్మ ఈ వాడలోన.. అంటూ శనివారం సాయంత్రం మండల కేంద్రంలో పాటు మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో ఎంగిలిపు బతుకమ్మ వేడుకలు ఘనంగా ప్రారంభమయ్యాయి, తొలిరోజు వేడుకల్లో భాగంగా తంగేడు, గానుగు, బంతి, పట్టుకుచ్చు, తామర పువ్వు, గుమ్మడి పువ్వులతో బతుకమ్మలను వివిధ రకాల రంగురంగుల పూలతో పేర్చి కూర్చి అందంగా అలంకరించారు, అనంతరం సాయంత్రం వేళలో సమీప చెరువులు, కుంటల వద్ద మహిళలందరూ ఒకచోట చేరి ఒక్కేసి పువ్వేసి చందమామ, ఒక్క జాముల చందమామ, అంటూ పాటలు పాడుతూ సందడి చేశారు, ఒకవైపు పాఠశాలలకు దసరా సెలవులు ఇవ్వడంతో పిల్లలు, విద్యార్థులతో బతుకమ్మ ప్రాంగణాలు సందడిగా మారాయి, బతుకమ్మ వేడుకలకు ప్రజలు మహిళలు పెద్ద ఎత్తున హాజరయ్యారు, ప్రకృతిని పరవశింపజేసే పూలను కొలిచే సాంప్రదాయం ప్రపంచంలో మరెక్కడా లేకుండా తెలంగాణలో రంగురంగుల పూలతో బతుకమ్మలను ఆరాధించడం ఆనవాయితీగా మారింది, అన్ని గ్రామాలలో బతుకమ్మ పాటలతో హోరెత్తి పోయింది, అన్ని గ్రామాల్లో ముందస్తుగా సర్పంచులు, గ్రామపంచాయతీ కార్యదర్శులు బతుకమ్మ ఘాటుల దగ్గర మైదానాన్ని చదును చేసి లైట్లతో అలంకరించారు, ఈ సందర్భంగా మహిళలు బతుకమ్మలు ఆడి సమీప చెరువుల్లో నిమజ్జనం చేశారు, ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు, మహిళలు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## ఢిల్లీ పబ్లిక్ స్కూల్‌లో ముందస్తు దసరా వేడుకలు



**హుజూర్‌నగర్, అక్టోబర్ 10 (జనంసాక్షి):** పట్టణ పరిధిలోని ఢిల్లీ పబ్లిక్ స్కూల్లో ముందస్తు దసరా వేడుకలను ఉత్సాహ భరిత వాతావరణంలో శనివారం పాఠశాల యాజమాన్యం ఘనంగా నిర్వహించారు. చెడుపై మంచి విజయానికి ప్రతీకగా దసరా ప్రాముఖ్యతను తెలియజేస్తూ, ఐక్యత, సానుకూలత, సాంస్కృతిక విలువలను ప్రతిబింబించేలా వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా యాజమాన్యం, సిబ్బందిని అభినందిస్తూ అందరికీ దసరా శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ జగన్మోహన్ రెడ్డి, ప్రిన్సిపాల్ త్రిపుర దేవి, హెచ్వో డి రమేష్, బోధన, బోధనేతర సిబ్బంది ఉత్సాహంగా పాల్గొన్నారు.

## సీనియర్ సిటిజన్లు శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసులకు సహకరించాలి - ఎస్ఐ నరేష్

**హుజూర్‌నగర్, అక్టోబర్ 10 (జనంసాక్షి):** సీనియర్ సిటిజన్లు సామాజిక స్పృహతో శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసులకు సహకరించాలని హుజూర్‌నగర్ ఎస్ఐ సీహెచ్ నరేష్ కోరారు. శనివారం ప్రభుత్వ పెన్షనర్ల కార్యాలయంలో సీనియర్ సిటిజన్లతో సమావేశమయ్యారు. మండలంలో శాంతి భద్రతలకు ఎలాంటి విఘాతం లేదని, ఎక్కడైనా సమస్య తలెత్తితే తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. గంజాయి ప్రభావం లేకుండా చర్యలు తీసుకుంటున్నామని, అనుమానితుల సమాచారం, గుర్తు తెలియని వ్యక్తుల వేలిముద్రలు సేకరించి భద్రపరిచామని తెలిపారు. పాత సెల్‌ఫోన్లను ఎవరికీ అమ్మవద్దని, వాటివల్ల సైబర్ నేరాలు జరుగుతున్నాయని హెచ్చరించారు. ట్రాఫిక్ సమస్యను త్వరలో పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. సమావేశానికి అసోసియేట్ అధ్యక్షులు ఎంఎస్ఎన్ రాజు అధ్యక్షత వహించారు. ఈ సమావేశంలో ఎంబీ దేవదానం, పారుపల్లి చంద్రశేఖర్, కేవీఎన్ మూర్తి, తాటి ప్రభాకర్ రెడ్డి, కే లక్ష్మయ్య, నూకల విద్యాసాగర్ తదితరులు పాల్గొన్నారు.



# గ్రామాలో ఏరులై పారుతున్న మద్యం

○గల్లి కో బెల్ట్ షాప్
○పట్టించుకునే నాదుడే లేడు




**ఆత్మకూరు (ఎం) అక్టోబర్ (10) జనంసాక్షి**
ఆత్మకూరు మండలం లో నీ అన్ని గ్రామాల్లో మద్యం ఏరులైపారుతోంది. ఆత్మకూరు మండలం కు రెండు వైన్స్ షాప్స్‌కు టెండర్ ఉండగా అవి సమయానికి ముస్తువున్నారు. అని మందు బాబుల కు అక్రమంగా నిర్వహిస్తున్న బెల్ట్ దందా జోరు పెరుగుతున్నది. ప్రతీ గ్రామానికో మెడికల్ షాప్ ఉంటుందో ఉండదో కానీ, వీధికొక బెల్ట్ షాప్ ఉంటుందంటే అతిశయోక్తి కాదు. అధికారుల అలసత్వంతో మద్యం మాఫియా గల్లీకో బెల్ట్ షాపు ఏర్పాటు చేస్తూ అందినకాడికి దండుకుంటున్నది. నివాస గృహాలు, చిన్న చిన్న కిరాణా షాపుల్లోనూ కావలసినంత మద్యం దొరుకుతున్నది. వైన్, బార్ షాపుల్లో సమయం ప్రకారం మద్యం లభ్యమవుతుండగా బెల్టు షాపుల్లో 24 గంటలు అందుబాటులో ఉంటున్నది. ఎప్పుడంటే అప్పుడు.. ఏ బ్రాండ్ అంటే ఆ బ్రాండ్ ఇండ్లలోనే లభిస్తున్నది. కిలోమీటర్ల మేర దూరంలోని వైన్ షాపులకు వెళ్లాల్సిన అవసరం లేకుండానే ఐదో, పదో ఎక్కువిస్తే ఇంటి పక్కనే మద్యం దొరుకుతున్నది. మద్యం విక్రయాలకు రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తుండటంతో వైన్ షాపుల నిర్వాహకులు ఇష్టారీతిగా వ్యవహరిస్తున్నారు. ఒక్కో వైన్ షాపు పరిధిలో కనీసం 30 చొప్పున బెల్టు షాపులు అనుబంధంగా పని చేస్తున్నాయి. తమ టార్గెట్లు చేరుకునేందుకు బెల్టు షాపులను ఏర్పాటు చేయిస్తూ, అక్రమంగా మద్యం అమ్మకాలు సాగించేలా వైన్‌షాపుల నిర్వా హకులే ప్రోత్సహిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి.

**ఇళ్లలోనే బెల్టు షాపులు**
ఒకప్పుడు బెల్ట్ షాపులు గ్రామానికి రెండు, మూడు భయం భయంగా నిర్వహించేవారు. కానీ నేడు విచ్చలవిడిగా కొనసాగుతున్నాయి. అయితే బెల్ట్ షాపులంటే మద్యం దుకాణాల్లా కనిపించవు. కిరాణా దుకాణాలు గా జనరల్ స్టోర్స్ గా హోటల్ గా నడిపిస్తున్నారు. ఏకంగా ఇళ్లలోనే చాలావరకు మద్యం అమ్మకాలు నిర్వహిస్తున్నారు. ఏ రాత్రి వెళ్లినా వీరి వద్ద మద్యం లభిస్తుంది. అడపాదడపా దాడులు చేసే ఆబ్కారీ శాఖ, పోలీసులు మళ్లీ ఇటు వైపు అధికారులు కన్నెత్తి చూడకపోవడంతో ఇష్టారీతిన అమ్మకాలు కొనసాగిస్తున్నారు. ఇప్పటికైనా ఎక్సైజ్ శాఖ అధికారులు బెల్టు షాపులపై చర్యలు తీసుకుంటారా?.. లేదా అనేది వేచి చూడాల్సి ఉంది.

**అధికారులు నిద్రమత్తు వీడాలి..**
గ్రామాల్లో అక్రమంగా మద్యం విక్రయాలు జరుగుతున్నా సంబంధిత అధికారులు చోద్యం చూస్తున్నారు. మద్యానికి బానిసై యువత ఉద్యోగాలకు వెళ్లకపోవడంతో కుటుంబాల్లో ఘర్షణలు చోటుచేసుకుంటున్నాయి. మద్యం కోసం ఆయా గ్రామాల బాటపట్టి యువత రోడ్డు ప్రమాదాలకు గురవుతున్నారు. అధికారులు నిద్రమత్తు వీడి గ్రామాల్లో ఉన్న బెల్టు దుకాణాలను మూసివేయాలి. మద్యానికి బానిస కాకుండా యువతకు ప్రభుత్వం అవగాహన కల్పించాలి.

**మా ఊళ్లో బెల్టుషాపులు తీసేయాలి: ఆత్మకూరు మహిళలు**
మా గ్రామంలో విచ్చల విడిగా బెల్టుషాపులు వెలిశాయి. ఇటు అధికారులు కానీ.. అటు ప్రజాప్రతినిధులు కానీ.. పట్టించుకున్న పాపాన పోవడం లేదు. పచ్చని సంసారాలు పాడవుతున్నాయి. వేకువ జామునే బెల్టుషాపులు తెరిచి ఉంటున్నాయి. ఈ గ్రామంలో ప్రతి కిరాణా షాపు బెల్టుషాపుగా మారింది. యువకులు తాడుగుకు బానిస అవుతున్నారు. ఉదయం లేవగానే చాయ్ తాగుతారో లేదో తెలియదు కానీ.. మద్యం మాత్రం తాగకుండా ఉండలేక పోతున్నారని, పనిచేసిన డబ్బులు మొత్తం తాగుడుకు ఖర్చు పెడుతున్నారని మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బెల్లుషాపులు తొలగించాలని పలుమార్లు ప్రభుత్వానికి విన్నవించినా ప్రయోజనం లేకుండా పోయిందని ఆరోపిస్తున్నారు.

**ఎన్ని వార్తలు రాసిన ఎన్ని సార్లు ఫోన్ చేసిన నిద్ర మత్తు వీడని అధికారులు**
కొన్ని రోజుల నుంచి బెల్ట్ షాప్ మాఫియా గురించి పత్రికలో ఎన్ని వార్తలు రాస్తున్న ఫోన్ ద్వారా సమాచారం తెలిపిన కూడా అధికారులు మాత్రం తనిఖీలు చేయడం లేదు. ఇలా అధికారులు మత్తు విడకుండా వుంటుంటే బెల్ట్ షాప్ మాఫియా నుంచి ముడుపులు ముడుతున్నాయని సందేహం కలుగుతుంది. ఇప్పటికైనా అధికారులు తనిఖీలు చేస్తారో లేదో చూడాలి. ఈ బెల్ట్ షాప్ మాఫియాను మూసేస్తారో లేదో వేచి చూడాలి.

## మేళ్లచెరువులో మారుమోగనున్న చండీ నాదం

### 29 ఏళ్లుగా అమ్మ సేవలో కొంకపాక రాధాకృష్ణమూర్తి దంపతులు



**మేళ్లచెరువు జనంసాక్షి :**
మేళ్లచెరువు గడ్డపై ఆధ్యాత్మిక శోభను నిలిపిన చండీ పీఠం అధిపతి, పరాశక్త్యాంబ సహిత పరమశివానంద నాథులు బిరుదాంకితులు కొంకపాక రాధాకృష్ణమూర్తి – సీతకుమారి దంపతుల ఆధ్వర్యంలో శ్రీ వనదుర్గా అమ్మవారి దేవస్థానంలో 29వ శరన్నవరాత్రి మహోత్సవాలు అంగరంగ వైభవంగా జరగనున్నాయి. అమ్మవారి సేవలో 29 సంవత్సరాలుగా అవిశ్రాంతంగా, నిరాడంబరంగా సేవలందిస్తూ, మేళ్లచెరువును ఆధ్యాత్మిక కేంద్రంగా మార్చిన ఘనత కొంకపాక వారిదేనని భక్తులు కొనియాడుతున్నారు. వారి చేతుల మీదుగా జరిగే ప్రతి పూజ, ప్రతి హోమం భక్తులకు కొండంత భరోసా. ఎలాంటి ఆర్భాటం లేకుండా, వచ్చిన భక్తులకు తీర్థ ప్రసాదాలు, ఆశీర్వచనాలతో అమ్మ అనుగ్రహాన్ని పంచుతున్న మహనీయులుగా వారికి పేరుంది. ఈసారి 11-10-2026 ఆదివారం ఉదయం 9 గంటలకు గణపతి పూజతో మొదలై 60 లీటర్ల పాలాభిషేకంతో అమ్మవారు రజిత కవచంలో దర్శనమివ్వనున్నారు. ప్రతిరోజు చక్రార్చన, దశమహావిద్య హోమాలు, చిన్నారుల భవిష్యత్తు కోసం 16న సరస్వతీ పూజ, నాలుకపై బీజాక్షర లేఖనం, 18న అహోరాత్ర కుంకుమార్చన, దుర్గాష్టమి చండీ హోమాలు, 19న కాళీ అలంకారం, 20న మహా పూర్ణాహుతితో ఉత్సవాలు ముగియనున్నాయి.భక్తులంతా ఈ మహోత్సవాల్లో పాల్గొ ని కొంకపాక రాధాకృష్ణమూర్తి గారి ఆశీర్వచనం, వన దుర్గా అమ్మవారి కృపకు పాత్రులు కావాలని ఆహ్వానం.

## సీఈసీ జ్ఞానేష్ కుమార్ వెంటనే రాజీనామా చేయాలి




**సూర్యాపేట (జనంసాక్షి):**
భారత ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ రాజీనామా చేయాలని ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ నాయకులు ఎస్.సోమయ్య, పుప్పాల వీరన్న, రేపాక లింగయ్య డిమాండ్ చేశారు. శనివారం జిల్లా కేంద్రంలోని మహాత్మా జ్యోతిబాపూలే విగ్రహం వద్ద నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత ప్రధాన ఎన్నికల కమిషనర్ ఏకపక్ష నిర్ణయాలను పునర్ సమీక్షించాలని అన్నారు.ఎన్నికల కమిషన్ స్వాతంత్ర్యతను కాపాడాలని పేర్కొన్నారు.అవకతవకలతో కూడిన సర్ ప్రక్రియను రద్దు చేయాలని,ఇప్పటి వరకు తొలగించిన ఓట్లపై సమగ్ర, స్వతంత్ర విచారణ జరపాలని కోరారు.ఎన్నికల కమిషనర్ల నియామక చట్టం 2023 రద్దు చేయాలని డిమాండ్ చేశారు. భారత రాజ్యాంగం ప్రకారం దేశంలో పుట్టిన ప్రతి పౌరుడికి ఓటు హక్కు జన్మ హక్కు లాంటిదని, దానిని ఉల్లంఘించే హక్కు లేదన్నారు.ఎలాంటి షరతులు లేకుండా ఓటు హక్కు కోల్పోయిన ప్రతి ఒక్కరికి ఓటు హక్కును నిబంధనల ప్రకారం పునరుద్ధరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు సిరికొండ అనిల్ కుమార్, మహేందర్, షేక్ ఉమర్, జి.వెంకటయ్య, బి దేవేందర్, బి.ఆడం, సాహెబలి, ఎన్.నాగేశ్వరరావు, పరమేష్ , సిహెచ్.రమేష్ , ఆనంద భాస్కర్, ధరావత్ లాలు, సిద్దిక్ భాష, ఆర్.శ్రీను, చంద్రశేఖర్ రెడ్డి, బి.ఆనంద్,ఆర్.సుధాకర్ , జె.లింగస్వామి,ఎ.రామకృష్ణ, ఎం.యాదయ్య, పి.నరసింహ చారి, ఏలే సీనయ్య , ఎస్.విజయ్, డి.బాలాజీ, వెంకటేశ్వర్లు , ఎన్.సైదా, డి.వెంకన్న, రాఘవులు తదితరులు పాల్గొన్నారు.

## సాయినాథుని పుణ్యతిథి ఉత్సవాలకు

# ముస్తాబైన ఆలయం!

○11 నుంచి 22 వరకు శరన్నవరాత్రి వేడుకలు..
○108 కలశాలతో అభిషేకం.. గరికపాటి నరసింహారావు ప్రవచనం..



**చింతపల్లి, అక్టోబర్ 10 (జనంసాక్షి )**
షిరిడీగా పేరొందిన చింతపల్లి మండల కేంద్రంలోని శ్రీ షిరిడీ సాయినాథుని ఆలయం ఉత్సవాలకు ముస్తాబైంది. సాయినాథుని 108వ పుణ్యతిథి, శరన్నవరాత్రి వేడుకలను వైభవంగా నిర్వహించేందుకు ఆలయ కమిటీ విస్తృత ఏర్పాట్లు చేస్తోంది. ఈ నెల 11 నుంచి 22వ తేదీ వరకు జరిగే ఉత్సవాల్లో భాగంగా ప్రతిరోజూ ప్రత్యేక పూజలు, అభిషేకాలు, హరికథలు, భజన సంకీర్తనలు, ఆధ్యాత్మిక ప్రవచనాలు నిర్వహించనున్నారు.



**భక్తిభావంతో ప్రత్యేక కార్యక్రమాలు**
1918 అక్టోబర్ 15న సాయిబాబా సమాధి పొందిన నేపథ్యంలో, ఈ విజయదశమితో ఆయన సమాధి పుణ్యతిథికి 108 సంవత్సరాలు పూర్తవుతున్నాయి. ఈ సందర్భంగా ఆలయాన్ని సుందరంగా అలంకరించి భక్తులకు ఆధ్యాత్మిక అనుభూతిని అందించేలా కార్యక్రమాలు రూపొందించారు. మరోవైపు శ్రీ దుర్గాదేవి శరన్నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించనున్నారు. ఉత్సవాల్లో భాగంగా ఈ నెల 11న శానకొండ శివకిరణ్ శర్మ నవరాత్రి ఉత్సవాల ప్రాముఖ్యతను వివరించనున్నారు. 12న జల్లా జయరాములు ఆధ్వర్యంలో గజేంద్రమోక్షం హరికథ, 13న వావిలాల నాగమణి ఆధ్వర్యంలో శివలీలల హరికథ నిర్వహించనున్నారు. 14, 19 తేదీల్లో భజన సంకీర్తనలు, 15న సినీనటి కరాటే కళ్యాణి ఆధ్వర్యంలో శ్రీ వల్లీ కల్యాణ హరికథ, 16న కుమారి వెంకటి నాగసింధు ఆధ్వర్యంలో శ్రీ సీతారాముల కల్యాణం, 17న బంగారు లక్ష్మి ఆధ్వర్యంలో శ్రీ పార్వతీ కల్యాణం, 18న జల్లా జయరాములు ఆధ్వర్యంలో శ్రీ రుక్మిణీ కల్యాణ హరికథ కార్యక్రమాలు జరగనున్నాయి.20న 108 కలశాలతో అభిషేకం ఈ నెల 20న విజయదశమి సందర్భంగా సాయినాథునికి 108 కలశాలతో అభిషేకం నిర్వహించనున్నారు. అదే రోజు సాయంత్రం 6 గంటలకు ఆలయ ప్రాంగణంలో పాలపిట్ట దర్శనం అనంతరం శమీ వృక్షానికి ప్రత్యేక పూజలు చేస్తారు. 21న పూర్ణాహుతితో పాటు సాయినాథుని ఏకనామ సంకీర్తన నిర్వహిస్తారు. 22న గరికపాటి ప్రవచనం ఈ నెల 22న సాయినాథుని పుణ్యతిథి కార్యక్రమంలో భాగంగా ఉదయం 11 గంటలకు పద్మశ్రీ గరికపాటి నరసింహారావు ఆధ్యాత్మిక ప్రవచనం ఇవ్వనున్నారు. ప్రతిరోజూ మధ్యాహ్నం 2 గంటలకు హరికథా కార్యక్రమాలు ప్రారంభమవుతాయి. భక్తులకు విస్తృత ఏర్పాట్లు ఉత్సవాలకు తరలివచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన సదుపాయాలు కల్పిస్తున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ మంచికంటి ధనంజయ తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని సాయినాథుని ఆశీస్సులు పొందాలని, ఉత్సవాలను విజయవంతం చేయాలని ఆయన కోరారు.

# జ్ఞానేశ్వర్ కుమార్ రాజీనామా చేయాలి



**టేకులపల్లి, అక్టోబర్ 10(జనంసాక్షి):** కేంద్ర ప్రభుత్వం చేతిలో ఎన్నికల ప్రధాన అధికారి కీలుబొమ్మగా మారారని, జ్ఞానేశ్వర్ కుమార్ వెంటనే రాజీనామా చేయాలని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ టేకులపల్లి మండల కమిటీ డిమాండ్ చేశారు. ఢిల్లీ జంతర్ మంతర్ వద్ద శాంతియుతంగా తలపెట్టిన కార్యక్ర మంపై భారత ప్రభుత్వం ఉక్కు పాదం మోపడాన్ని సిపిఐఎంఎల్ న్యూడెమోక్రసీ తీవ్రంగా ఖండిస్తుందని టేకులపల్లి పార్టీ మండల కార్యదర్శి ఎట్టి నరసింహా రావు,ఐ ఎఫ్ టి యు రాష్ట్ర నాయకులు డి ప్రసాద్ అన్నారు. భారతదేశంలో సర్(రాఎఫ్ఱ్) పేరుతో 15 కోట్ల ఓట్లను రద్దు చేయడం ఎన్నికల ప్రధాన అధికారి ఏకపక్షంగా కేంద్ర ప్రభుత్వం చేతిలో కీలుబొమ్మగా మారి నిర్ణయం చేయడం ప్రజాస్వామ్యానికే సిగ్గు చేటని అన్నారు. ప్రజల చేత ప్రజల కొరకు ఎన్నుకో బడ్డ ప్రభుత్వం దేశ పౌరుల ఓటు హక్కును హరించడం కేంద్ర ప్రభుత్వం వైఖరికి అద్దం పడుతుం దని అన్నారు. ఢిల్లీలో 57 మెట్రో రైల్వే స్టేషన్లను రద్దు చేయడం, ఢిల్లీకి లక్షలాది మందిని తరలించే అన్ని రైలు మార్గాలను రద్దు చేయడం ప్రజాస్వామ్యంపై దాడి అని అన్నారు. కేంద్ర ప్రభుత్వం రైలు మార్గాల ను మూసివేయడం ఢిల్లీ మెట్రో రైల్వే స్టేషన్లను మూసివేయడం నెట్వర్క్లను బందు పెట్టడం పై సుప్రీంకోర్టు తీవ్ర అభ్యంతరాన్ని వ్యక్తం చేసినప్పటి కిని కేంద్ర ప్రభుత్వం వైఖరిలో మార్పు లేదని కోర్టు తీర్పులను లెక్కచేయకుండా తన చిత్తం వచ్చినట్లు వ్యవహరిస్తుందని ఇది తన గోతిని తాను తవ్వుకోవ టమేనని అన్నారు. ఇప్పటికైనా జ్ఞానేష్ కుమార్ ను రాజీనామా చేయించాలని, లేదంటే నరేంద్ర మోడీ, అమిత్ షాలే నైతిక బాధ్యత వహించాల్సి ఉంటుంద ని జరగబోయే పరిణామాలకు బాధ్యత వహించాల్సి ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐకేఎంఎస్ జిల్లా అధ్యక్షులు కల్తీ వెంకటేశ్వర్లు, మండల అధ్యక్ష,కార్యదర్శులు గుగులోతు రామచంద్, భూక్య హర్జ, నర్సింగు, వినోదు, వెంకట్రాం,బాబు,ధరావత్ వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## సీఐ వెంకటేశ్వర్లుకు పినపాక జర్నలిస్టుల సంఘం ఘన సన్మానం



**పినపాక, అక్టోబర్ 10 (జనంసాక్షి):** విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేస్తూ పోలీస్ శాఖకు విశేష సేవలు అందిస్తున్న సీఐ వెంకటేశ్వర్లును పినపాక జర్నలిస్టుల సంఘం అధ్యక్షుడు సత్రపల్లి సారయ్య, కార్యవర్గం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు సత్రపల్లి సారయ్య మాట్లాడుతూ పోలీస్ విధుల్లో నిబద్ధతతో వ్యవహరిస్తూ, కఠిన పరిస్థితుల్లోనూ శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేస్తున్న సీఐ వెంకటేశ్వర్లుకు జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ గుర్తింపు అందించడం అభినందనీయమని జర్నలిస్టుల సంఘం ప్రతినిధులు పేర్కొన్నారు. పోలీస్ శాఖలో బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తిస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు ఆయన చేస్తున్న కృషి ప్రశంసనీయమన్నారు. ప్రజలకు రక్షణ కల్పిస్తూ, శాంతిభద్రతల పరిరక్షణలో పోలీస్ అధికారులు చేస్తున్న సేవలను గుర్తించడం సమాజానికి స్ఫూర్తిదాయకమని వారు అన్నారు. విధి నిర్వహణలో మరిన్ని విజయాలు సాధిస్తూ ప్రజలకు విశేష సేవలు అందించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా సీఐ వెంకటేశ్వర్లు జర్నలిస్టుల సంఘం ప్రతినిధులతో మాట్లాడుతూ... అవార్డు మరింత బాధ్యత పెంచిందన్నారు. ఫ్రెండ్లీ పోలీస్ తమలక్ష్యమని ప్రజలు తమ సమస్యలను పోలీసుల దృష్టికి తీసుకురావాలని కోరారు. తన సేవలను గుర్తించి సన్మానించడం సంతోషంగా ఉందని సిఐ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పినపాక జర్నలిస్టుల సంఘం గౌరవ సలహాదారు కొత్త దామోదర్ గౌడ్, ఉపాధ్యక్షుడు వాగబోయిన సాంబశివరావు, ప్రధాన కార్యదర్శి అత్తే లక్ష్మణ్, కోశాధికారి కన్నె రమేష్, గొడిశాల చంద్రం తదితరులు పాల్గొన్నారు.




## భద్రాచలంలో వివాదాస్పద స్థలంపై అధికారుల చర్యలు

**- షెడ్డు సీజ్.. ప్రభుత్వ స్థలంగా ప్రకటిస్తూ బోర్డు ఏర్పాటు**

**భద్రాచలం అక్టోబర్ 10 (జనంసాక్షి)**

భద్రాచలంలోని భద్రగిరి మార్ట్ పక్కన సర్వే నంబర్ 121లో ఉన్న వివాదాస్పద స్థలంపై రెవెన్యూ అధికారులు చర్యలు చేపట్టారు. శనివారం తహసీల్దారు టి.రవి, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసరావు సమక్షంలో అక్కడ నిర్మించిన షెడ్డును సీజ్ చేసి, సదరు స్థలం ప్రభుత్వానికి చెందినదని పేర్కొంటూ బోర్డు ఏర్పాటు చేశారు. అయితే, స్థల యజమాని తన వద్ద స్థలానికి సంబంధించిన అన్ని ఆధారాలు ఉన్నాయని పేర్కొన్నట్లు తెలిసింది. మరోవైపు, ఈ స్థలం ప్రభుత్వానికి చెందినదని, దీనికి సంబంధించి కోర్టు ఉత్తర్వులతో పాటు ఉన్నతాధికారుల ఆదేశాలు ఉన్నాయని తహసీల్దారు పేర్కొన్నట్లు సమాచారం. దీంతో సర్వే నంబర్ 121లోని స్థలంపై వివాదం మరోసారి చర్చనీయాంశంగా మారింది.

# ప్రజాస్వామ్య హక్కులపై కేంద్రం ఉక్కుపాదం!

**ఎం.వెంకటాయపాలెంలో మోదీ దిష్టిబొమ్మ దహనం**

**జంతర్ మంతర్ వద్ద ఆంక్షలు ఎత్తివేయాలి: సీపీఐఎంఎల్ మాస్‌లైన్ డిమాండ్**




**ఖమ్మం రూరల్, (జనం సాక్షి):** ప్రజాస్వామ్య బద్ధంగా నిరసన తెలిపే హక్కును సైతం కేంద్ర ప్రభుత్వం కాలరాస్తోందని సీపీఐఎంఎల్ మాస్‌లైన్ పాలేరు డివిజన్ కార్యదర్శి బందెల వెంకయ్య విమర్శించారు. ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద నిరసన తెలుపుతున్న వారిని పోలీసు బలగాలతో భయభ్రాంతులకు గురిచేయడాన్ని ఖండిస్తూ ఖమ్మం రూరల్ మండలం ఎం.వెంకటా యపాలెంలో శనివారం పార్టీ ఆధ్వర్యంలో మోదీ దిష్టిబొమ్మను దహనం చేసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా బందెల వెంకయ్య మాట్లాడుతూ.. దేశంలో 13 కోట్ల మంది ఓటర్ల ఓట్లను రద్దు చేయడం అత్యంత దుర్మార్గమైన చర్య అని ఆరోపించారు. ఈ వ్యవహారంపై ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ జంతర్ మంతర్ వద్ద శాంతి యుతంగా నిరసన తెలిపేందుకు వెళ్లిన వారిని అడ్డుకోవడం రాజ్యాంగం కల్పించిన హక్కు లను హరించడమేనని అన్నారు. నిరసనకారులను కట్టడి చేసేందుకు వేలాది మంది పోలీసులను, సైనిక బలగాలను మోహరించి భయానక వాతావరణాన్ని సృష్టించారని విమర్శించారు. నిరసనకారులకు కనీస సౌకర్యాలు లేకుండా నీరు, విద్యుత్ సరఫరాను నిలిపివేయడం తో పాటు ఇంటర్నెట్ సేవలకు అంతరాయం కలిగించారని, మెట్రో స్టేషన్ల మూసివేత, రైళ్ల రాకపోకలపై ఆంక్షలతో ప్రజలను ఇబ్బందులకు గురిచేశారని ఆరోపించారు. ప్రజాస్వామ్యంలో నిరసన తెలిపే హక్కు ప్రతి పౌరుడికి ఉందని, ఆ హక్కును అడ్డుకోవడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం తక్షణమే నిరసనలపై విధించిన ఆంక్షలను ఎత్తివేసి, ప్రజాస్వామ్య హక్కులను గౌరవించాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రజల గొంతుకను అణచివేసే చర్యలను తమ పార్టీ తీవ్రంగా ఖండిస్తుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐఎంఎల్ మాస్‌లైన్ పాలేరు డివిజన్ నాయకులు కుర్ర వెంకన్న, రెంటాల యాదగిరి, మండల నాయకులు బాలేనా యాదగిరి, శీలం లెనిన్, రెంటాల రామదాసు, గ్రామ కార్యదర్శి అవిరేని వెంకన్న, తోకల పెద్ద వెంకన్న, దొండేటి సత్యం, మద్దెల రాంబాబు, కుర్ర నాగయ్య, తోకల సంపత్, టీయూసీఐ నాయకులు కందుల వెంకటేశ్వర్లు, భోగి సత్యనారాయణ, బుర్ర మల్లయ్య, మందటి ఉపేందర్, శీలం ముత్యాలు, దరిపెల్లి లక్ష్మయ్య, మంగళగిరి వెంకటి, పాతర్ల రాఘవులు, లింగయ్య, రెంటాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# స్వామివారికి 10 లక్షల విరాళం అందించిన భక్తులు



**యాదగిరిగుట్ట దేవస్థానం అక్టోబర్ 10 (జనంసాక్షి)**

తెలంగాణలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన యాదగిరిగుట్ట దేవాలయానికి సికింద్రాబాద్ లోని రాణిగంజ్‌కు చెందిన శ్రీ బద్రి ప్రసాద్, వెంకటరాజు సోదరులు సంయుక్తంగా శనివారం రూ.10,00,000/- (పది లక్షల రూపాయలు) విరాళంగా అందజేశారు. ఈ విరాళంలో భాగంగా శ్రీ స్వామివారి అన్నప్రసాద వితరణకు రూ.8,00,000/- (ఎనిమిది లక్షల రూపాయలు), గరుడ ట్రస్ట్‌కు రూ.2,00,000/- (రెండు లక్షల రూపాయలు) సమర్పించారు. ఈ సందర్భంగా దేవస్థాన కార్య నిర్వహణా ధికారి భవాని శంకర్ దాత సోదరులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. దాతలు అందిస్తున్న సహకారం ఆలయ అభివృద్ధికి, భక్తులకు మెరుగైన సౌకర్యాల కల్పనకు, దేవస్థానం నిర్వహిస్తున్న ధార్మిక, సేవా కార్యక్రమాల నిర్వహణకు కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. భవిష్యత్తులోనూ దాతల సహకారం దేవస్థాన అభివృద్ధికి మరింత తోడ్పడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.



## కబడ్డీ జిల్లా జట్టు క్రీడాకారులకు దుస్తుల పంపిణీ

**కోదాడ,( జనంసాక్షి):**

అక్టోబర్ 10వ తేదీ నుండి 12 వరకు తెలంగాణ రాష్ట్ర కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేటలో జరగనున్న 52వ బాలికల జూనియర్ కబడ్డీ పోటీలకు ఎంపికైన సూర్యాపేట జిల్లా జట్టుకు ముత్తినేని సైదేశ్వరరావు క్రీడా దుస్తులు అందించడం జరిగింది . ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి జాతీయ క్రీడాకారులు నామా నరసింహారావు ప్రిన్సిపల్ రఘు, అసోసియేషన్ సభ్యులు రమేష్ బాబు, మాతంగి సైదులు, వ్యాయామ ఉపాధ్యాయులు కోటేశ్వరరావు,సృజన్ రూబిన్, మట్టయ్య,సతీష్ ప్రమోద్ , పాల్గొన్నారు.

# రెజోనెన్స్ స్కూల్‌లో అంబరాన్నంటిన బతుకమ్మ సంబరాలు



**ఖమ్మం (జనంసాక్షి):** ఖమ్మం పట్టణంలోని శ్రీనివాస నగర్‌లో గల రెజోనెన్స్ పాఠశాలలో బతుకమ్మ సంబరాలు అత్యంత వైభవంగా, సంప్రదాయబద్ధంగా జరిగాయి. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకైన ఈ పూల జాతరను పాఠశాల ప్రాంగణంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు ఉత్సాహంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ నాగేంద్ర కుమార్ మాట్లాడుతూ, బతుకమ్మ పండుగ విశిష్టతను వివరించారు. ఆశ్వయుజ శుద్ధ పాడ్యమి నుంచి తొమ్మిది రోజుల పాటు ప్రకృతి సిద్ధమైన పూలతో బతుకమ్మను పేరుస్తూ జరుపుకునే విశిష్ట పండుగ ఇదని పేర్కొన్నారు. చారిత్రక నేపథ్యాన్ని గుర్తుచేస్తూ, చోళ రాజు ధర్మాంగదునికి లక్ష్మీదేవి అనుగ్రహంతో జన్మించిన ఆడపిల్ల నిండు నూరేళ్లు బతకాలని 'బతుకమ్మ'గా ఆశీర్వదించిన పురాణ గాథను విద్యార్థులకు తెలియజేశారు. అలాగే, మలిదశ తెలంగాణ ఉద్యమంలో బతుకమ్మ పోరాట స్ఫూర్తిగా నిలిచిందని, ఉద్యమకారులకు స్వాగతం పలికి వీరతిలకం దిద్దిన చరిత్ర బతుకమ్మ సొంతమని కొనియాడారు. పాఠశాల కరస్పాండెంట్ నీలిమ మాట్లాడుతూ, తెలంగాణ ఆడపడుచులు ఆడే బతుకమ్మ ఆటలతో ప్రకృతి సైతం పులకరిస్తుందన్నారు. అన్ని వర్గాల ప్రజలు సమానత్వంతో, భక్తిశ్రద్ధలతో జరుపుకునే ఏకైక పండుగ బతుకమ్మ అని చెప్పారు. పూలనే దైవంగా పూజించడం, జీవన కష్టసుఖాలను పాటలుగా మలుచుకోవడం తెలంగాణ ప్రజల ప్రత్యేకతని వివరించారు. బతుకమ్మ తయారీలో ఉపయోగించే తంగేడు, గునుగు వంటి ఔషధ గుణాలున్న పువ్వులు నీటిని శుద్ధి చేస్తాయని, పర్యావరణ పరిరక్షణకు ఇది ఎంతో దోహదపడుతుందని పేర్కొన్నారు. ఈ వేడుకల్లో విద్యార్థినులు సాంప్రదాయ దుస్తుల్లో హాజరై, రంగురంగుల పూలతో తీర్చిదిద్దిన బతుకమ్మల చుట్టూ చప్పట్లు కొడుతూ, లయబద్ధంగా ఆడిపాడిన తీరు అందరినీ ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొని సందడి చేశారు.

## కల్లూరు పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో శరన్నవరాత్రి ఉత్సవాలు

## ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్‌కు ఆహ్వానం



**కల్లూరు అక్టోబర్ 10 (జనంసాక్షి)**
కల్లూరు మున్సిపాలిటీ పరిధిలోని మధిర రోడ్డులో గల గుర్రం పెద్ద శ్రీనివాసరావు ప్రాంగణంలో దసరా శరన్నవరాత్రి ఉత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. కల్లూరు పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో× జరగబోయే దేవీ నవరాత్రి వేడుకలకు సంబంధించిన ఆహ్వాన పత్రికలను సంఘ ప్రతి నిధులు ప్రజాప్రతినిధులకు, కాంగ్రెస్ నాయకులకు అందజేశారు. ఈ ఉత్సవాలకు ముఖ్య అతిథులుగా హాజరుకావాల్సిందిగా సత్తుపల్లి శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ లను ఆర్యవైశ్య సంఘ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వానించారు. వారితో పాటు కల్లూరు మున్సిపాల్ చైర్పన్ ధరావత్ మోహన్ నాయక్ ని కూడా వేడుకలకు విచ్చేయాల్సిందిగా కోరుతూ ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షులు పసుమర్తి చంద్రరావు ఆర్యవైశ్య సంఘం కల్లూరు మండలం పుర ప్రముఖులు చారు గుండ్ల అచ్యుతరావు, పసుమర్తి రాంబాబు,చలువాది నగేష్, అనుమోలు శ్రీనివాసరావు, కాటేపల్లి కిరణ్, మోటమర్రి ప్రభాకర్, రాచమల్ల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు .

## ప్రధాని నరేంద్ర మోదీ ఆయురారోగ్యాలతో ఉండాలని పూజలు

**విమాన ప్రమాదంలో గాయపడిన పైలట్ త్వరగా కోలుకోవాలని ప్రార్థనలు**



**చంద్రుగొండ, అక్టోబర్ 10 (జనంసాక్షి):**
మహాలయ అమావాస్యను పురస్కరించుకొని చంద్రుగొండ మండలం మద్దుకూరులోని శ్రీదేవి భూదేవి సమేత వెంకటేశ్వర స్వామి ఆలయంతో పాటు శ్రీ దుర్గామాత ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని చంద్రుగొండ మండల భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడు నల్లమోతు రఘుపతిరావు దంపతులు ఏర్పాటు చేశారు. దేశ ప్రధాని నరేంద్ర మోదీకి విదేశీ దుష్టశక్తులు, దేశంలోని దుష్ట రాజకీయ శక్తుల వల్ల ఎలాంటి హాని కలగకుండా, ఆయన ఆయురారోగ్యాలతో ఉండాలని స్వామివారిని ప్రార్థిస్తూ ప్రత్యేక పూజలు చేయించారు. పై దుబాయ్ విమాన ప్రమాద ఘటనలో 180 మంది ప్రయాణికుల ప్రాణాలను కాపాడినట్లు పేర్కొన్న పైలట్ మచ్చార్ గాయాల నుంచి త్వరగా కోలుకొని సంపూర్ణ ఆరోగ్యంతో ఉండాలని ఆకాంక్షిస్తూ ప్రార్థనలు నిర్వహించారు. దేశ ప్రజల క్షేమం, శాంతి, సౌభాగ్యాల కోసం దైవాన్ని ప్రార్థించినట్లు నల్లమోతు రఘుపతిరావు దంపతులు తెలిపారు.

# ఎస్.వి.ఎం. సెంట్రల్ పబ్లిక్ స్కూల్‌లో ఘనంగా బతుకమ్మ వేడుకలు



**ఖమ్మం (జనంసాక్షి):** తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ సంబరాలను ఖమ్మంలోని ఎస్.వి.ఎం. సెంట్రల్ పబ్లిక్ స్కూల్ ప్రాంగణంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినులు సంప్రదాయ దుస్తులు ధరించి, తీరొక్క పూలతో అందంగా బతుకమ్మలను పేర్చి పాఠశాలలో సందడి చేశారు. విద్యార్థులు, ఉపాధ్యాయినులు లయబద్ధంగా చప్పట్లు కొడుతూ బతుకమ్మ పాటలు పాడి, సంప్రదాయ నృత్యాలతో అలరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ కొండా శ్రీధర్ రావు మాట్లాడుతూ.. తెలంగాణ జీవన విధానంలో బతుకమ్మ పండుగకు ప్రత్యేక విశిష్టత ఉందని పేర్కొన్నారు. ప్రకృతి సిద్ధమైన పూల ఔషధ గుణాలు, వాటి ప్రాధాన్యతను విద్యార్థులకు వివరిస్తూ, మన సంస్కృతీ సంప్రదాయాలను భావితరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. అనంతరం చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా నిర్వహించిన రావణ వధ కార్యక్రమం అందరినీ విశేషంగా ఆకట్టుకుంది. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులకు, ప్రజలకు విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు. డైరెక్టర్ ఉమా కిశోర్ మాట్లాడుతూ.. బతుకమ్మ పండుగ మహిళల ఆత్మగౌరవానికి, ప్రకృతితో మానవజాతికి ఉన్న విడదీయరాని బంధానికి ప్రతీక అని తెలిపారు. ఇటువంటి వేడుకల ద్వారా విద్యార్థుల్లో ఐకమత్యం, సంప్రదాయాల పట్ల గౌరవం, పర్యావరణ పరిరక్షణపై స్పృహ పెరుగుతాయని వివరించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ పి.వి.ఆర్. మురళీమోహన్, ఉపాధ్యాయ, ఉపాధ్యాయేతర సిబ్బంది మరియు విద్యార్థినీ విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## నాలుగు బంగారు పతకాలతో సారపాక కీర్తి పతాక..

## మేఘన కాంతి ప్రియకు ఘన సన్మానం!

**బూర్గంపహాడ్ అక్టోబర్ 10 (జనంసాక్షి)**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా :- హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో పీజీ విద్యను పూర్తి చేసి నాలుగు బంగారు పతకాలు సాధించిన బూర్గంపహాడ్ మండలం సారపాకకు చెందిన మేఘన కాంతి ప్రియను సాకేతపురి దాసాంజనేయ స్వామి ఆలయ కమిటీ ఘనంగా సన్మానించింది. మహాలయ అమావాస్య సందర్భంగా ఆలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజలు, అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో ఈ సత్కారం జరిగింది. తాతిరెడ్డి గోవిందరెడ్డి, ధనలక్ష్మి దంపతుల కుమార్తె మేఘన.. తెలంగాణ రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా, యూనివర్సిటీ ఉపకులపతి జె. అనురాధ చేతుల మీదుగా నాలుగు బంగారు పతకాలు అందుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మేఘనతో పాటు ఆమె తల్లిదండ్రులను సత్కరించి అభినందించారు. మేఘన సాధించిన విజయం బూర్గంపహాడ్ మండలంతో పాటు జిల్లాకు గర్వకారణమని పేర్కొంటూ, భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించి సమాజానికి సేవ చేయాలని ఆకాంక్షించారు. తల్లిదండ్రులు, గురువుల ప్రోత్సాహం, మార్గదర్శకత్వమే తన విజయానికి కారణమని మేఘన తెలిపారు. భవిష్యత్తులో సివిల్ సర్వీసెస్ సాధించి ప్రజలకు సేవ చేయాలనే లక్ష్యంతో ముందుకు సాగుతానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు ఏనుగుల వెంకటరెడ్డి, వారాల కనకారావు, సోము రోసిరెడ్డి, కామేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## అంగడిపేటలో హైమాక్స్ లైట్ల ఏర్పాటు

**గ్రామంలో మెరుగుపడనున్న రాత్రి వేళల వెలుతురు**



**అంగడిపేట,అక్టోబర్ 10 (జనసాక్షి):** అంగడిపేట గ్రామపంచాయతీ పరిధిలోని అంగడిపేట గ్రామంలో ఆంజనేయస్వామి దేవాలయం సమీపంలో, అలాగే అంగడిపేట తండాలో హైమాక్స్ లైట్లను అంగడిపేట సర్పంచ్ రమావత్ చిరంజీవి ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ ప్రజలకు రాత్రి వేళల్లో మెరుగైన వెలుతురు అందించడంతో పాటు,ఆయా ప్రాంతాల్లో చీకటి సమస్యను తగ్గించేందుకు ఈ ఏర్పాట్లు చేపట్టారు. హైమాక్స్ లైట్ల ఏర్పాటుతో గ్రామస్తులకు రాత్రి సమయాల్లో రాకపోకలకు సౌకర్యం కలగనుంది. ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలను కల్పించడంలో భాగంగా చేపట్టిన ఈ చర్యపై గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## అంతర్జాతీయ పురస్కార గ్రహీత షహనాజ్ బేగంకు ఘన సన్మానం

**పాల్వంచ ముస్లిం వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో అభినందనలు**



**అశ్వాపురం, అక్టోబర్ 10 (జనంసాక్షి):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండల కేంద్రంలోని మంచికంటినగర్‌లో ఉన్న అరిఫా, రోష్ని అండ్ రీమా వృద్ధాశ్రమ నిర్వాహకురాలు షహనాజ్ బేగంకు అంతర్జాతీయ శాంతి, ప్రతిభ పురస్కారం లభించిన సందర్భంగా పాల్వంచ ముస్లిం వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆమెకు శాలువా కప్పి శుభాకాంక్షలు తెలిపారు.సొసైటీ అధ్యక్షుడు ఎస్.కె. రెహమాన్ మాట్లాడుతూ, కులమతాలకు అతీతంగా వృద్ధులకు సేవలందిస్తూ అంతర్జాతీయ పురస్కారం అందుకోవడం అశ్వాపురం మండలంతో పాటు జిల్లాకే గర్వకారణమన్నారు. వృద్ధులను ఆదరిస్తూ వారి చివరి దశలో అండగా నిలుస్తున్న షహనాజ్ బేగం సేవలు అభినందనీయమని పేర్కొన్నారు. ఆమె సేవలకు తమ సొసైటీ తరపున సహకారం అందిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో సొసైటీ కోశాధికారి గౌసిద్దీన్, ప్రధాన కార్యదర్శి ఎస్.కె. కాజా మియా, కార్యనిర్వాహక అధ్యక్షుడు ఎం.డి. యూసఫ్, ఆశ్రమ నిర్వాహకురాలు షహనాజ్ బేగం, మెహరాజ్ దంపతులు పాల్గొన్నారు.

## డీ-అడిక్షన్ కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన న్యాయమూర్తి

**భద్రాచలం అక్టోబర్ 10 (జనంసాక్షి)**
భద్రాచలంలోని డీ-అడిక్షన్ కేంద్రాన్ని భద్రాచలం కోర్టు న్యాయమూర్తి దుర్గాభవాని శనివారం ఆకస్మికంగా సందర్శించారు. భద్రాచలం నూతన సీఐ ఎస్. రాజు, కోర్టు సిబ్బందితో కలిసి కేంద్రానికి చేరుకున్న ఆమె అక్కడి పరిస్థితులను పరిశీలించారు. ఈ సందర్భంగా కేంద్రంలో అందిస్తున్న సేవలు, చికిత్స పొందుతున్న వారికి కల్పిస్తున్న సౌకర్యాలు, పరిసరాల పరిశుభ్రత తదితర అంశాలను పరిశీలించినట్లు తెలిపింది. వ్యసనాల బారినపడిన వారికి సరైన చికిత్స, కౌన్సెలింగ్ అందించడం ద్వారా వారిని సాధారణ జీవనంలోకి తీసుకురావడంలో డీ-అడిక్షన్ కేంద్రాలు కీలక పాత్ర పోషిస్తాయి. ఈ నేపథ్యంలో కేంద్రం పనితీరును పరిశీలించడం ప్రాధాన్యం సంతరించుకుంది. ఈ కార్యక్రమంలో న్యాయమూర్తితో పాటు సీఐ ఎస్. రాజు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.



# తీరొక్క పూల సింగిడి.. 'స్మార్ట్ కిడ్జ్'లో బతుకమ్మ సంబురం

❍వలయాకారంలో లయబద్ధ అడుగులు.. మార్మోగిన జానపద గీతాలు
❍ ఆకట్టుకున్న పల్లకి, నెలవంక, తులసికోట బతుకమ్మలు
❍వైభవంగా శరన్నవరాత్రి వేడుకలు.. ఘనంగా రావణ దహనం



ఖమ్మం, (జనంసాక్షి) :
ప్రకృతిని ఆరాధిస్తూ, పల్లె సంస్కృతి జీవనాడిని ప్రతిబింబించే పూల పండుగ బతుకమ్మ సంబరాలతో నగరంలోని 'స్మార్ట్ కిడ్జ్' విద్యాసంస్థల ప్రాంగణం పులకించిపోయింది. శనివారం పాఠశాలలో దసరా, బతుకమ్మ ఉత్సవాలను అత్యంత వైభవోపేతంగా, సంప్రదాయబద్ధంగా నిర్వహించారు. ఉదయం నుంచే విద్యార్థినులు సంప్రదాయ వస్త్రధారణతో గునుగు, తంగేడు, బంతి, చామంతి వంటి తీరొక్క పూలతో పేర్చిన బతుకమ్మలను నెత్తిన మోసుకుంటూ పాఠశాలకు తరలివచ్చారు. మైదానం నడిబొడ్డున కొలువుదీరిన గౌరమ్మ చుట్టూ చిన్నారులు చేరి, చప్పట్ల తాళాలకు అనుగుణంగా అడుగులు వేస్తూ 'బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో.. బంగారు బతుకమ్మ ఉయ్యాలో' అంటూ ఆలపించిన జానపద గీతాలు ప్రాంగణమంతటా ఆధ్యాత్మిక, ఉల్లాసభరిత వాతావరణాన్ని నింపాయి. చిన్నారులు ప్రత్యేక సృజనాత్మకతతో రూపొందించిన పల్లకి బతుకమ్మ, నెలవంక బతుకమ్మ, తులసికోట బతుకమ్మలు వేడుకల్లో ప్రత్యేక ఆకర్షణగా నిలిచి అందరినీ కట్టిపడేశాయి. తొలుత జగన్మాత గౌరీదేవికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం, దసరా ఉత్సవాల్లో భాగంగా చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా నిర్వహించిన రావణ దహన ఘట్టం విద్యార్థుల్లో విశేష ఉత్సాహాన్ని నింపింది. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణ చైతన్య మాట్లాడుతూ.. ఆడపడుచుల ఆత్మగౌరవాన్ని, జలవనరుల విశిష్టతను చాటిచెప్పే బతుకమ్మ వేడుకలు విశ్వవ్యాప్తంగా తెలంగాణ సాంస్కృతిక ఖ్యాతిని ఇనుమడింపజేస్తున్నాయని కొనియాడారు. ప్రకృతిని పూజించి సంరక్షించినప్పుడే మానవాళి మనుగడ సురక్షితంగా ఉంటుందనే జీవన సందేశాన్ని భావితరాలకు అందించేందుకే పాఠశాలలో ఈ సంబరాలను ఘనంగా నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ చింతనిప్పు సుకన్య, ప్రిన్సిపల్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఉత్సవాలను విజయవంతం చేశారు.






# వైభవంగా శ్రీ సరస్వతి శిశు మందిర్ లో ముందస్తు బతుకమ్మ వేడుకలు.

**- కోలాట ప్రదర్శనలతో ఆకట్టుకున్న విద్యార్థులు.. ఉత్సాహంగా పాల్గొన్న తల్లిదండ్రులు**





బూర్గంపహాడ్ అక్టోబర్ 10 (జనంసాక్షి)
తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను పురస్కరించుకుని బూర్గంపహాడ్‌లోని శ్రీ సరస్వతీ శిశు మందిర్‌లో శనివారం ముందస్తు బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రాంగణంలో పండుగ సందడి నెలకొనగా, విద్యార్థినీ విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని వేడుకలకు ప్రత్యేక శోభను తీసుకొచ్చారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన చక్కని కోలాటాలు అందరినీ ఆకట్టుకున్నాయి. తల్లిదండ్రులు సైతం పెద్ద సంఖ్యలో పాల్గొని విద్యార్థులను ప్రోత్సహిస్తూ వేడుకల్లో ఆనందంగా పాలుపంచుకున్నారు. సంప్రదాయ పండుగల విశిష్టతను విద్యార్థులకు తెలియజేస్తూ, మన సంస్కృతి పట్ల గౌరవాన్ని పెంపొందించేలా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ వేడుకల్లో పాఠశాల ప్రధానాచార్యులు, ఆచార్య బృందం, కమిటీ సభ్యులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఇలాంటి సాంస్కృతిక కార్యక్రమాల ద్వారా భావితరాలకు మన సంప్రదాయాలను అందించవచ్చని నిర్వాహకులు తెలిపారు.




# స్టెమ్‌స్పార్క్ రెజొనెన్స్ శ్రీనగర్‌లో అంబరాన్నంటిన బతుకమ్మ సంబరాలు

ఖమ్మం, (జనంసాక్షి) :
స్థానిక శ్రీనగర్ కాలనీలోని స్టెమ్‌స్పార్క్ రెజొనెన్స్ స్కూల్‌లో పూల పండుగ అయిన బతుకమ్మ వేడుకలను తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలు ఉట్టిపడేలా ఆడపిల్లలు బతుకమ్మ ఆటపాటలతో సాంస్కృతిక కళలతో మహంకాళి అమ్మవారి వేషాధారణలతో కనులవిందుగా ప్రకృతి పరవసించేలా సంబరాలు అంబరాన్నంటేలా అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ కొండా శ్రీధర్‌రావు మాట్లాడుతూ, తెలంగాణ ప్రాంతానికే ప్రత్యేకమైన ఈ పండుగను ప్రాచీన కాలం నుండి సాంప్రదాయకంగా జరుపుకుంటున్నామని, తెలంగాణలో అన్ని కుటుంబాలలోని ఆడపడుచులు వారి అన్నదమ్ములు కలకాలం ఆనందంగా జీవించాలని కోరుతూ తంగేడూ, బంతి, చేమంతి ఇంకా వివిధ రకాల పూలను బతుకమ్మగా పేర్చి, గౌరమ్మను ప్రతిష్ఠించి 9 రోజుల పాటు జరుపుకునే పండుగ అని తెలియజేస్తూ, కామ, క్రోద, లోభ, మధ, మోహ, అహంకారం, మాత్సర్య, అసూయ, చిత్తం, మానస్ వంటి చెడు లక్షణాలు ప్రతి మనిషి దూరం చేసుకొని మంచివైపు నడవాలంటూ చెడుపై మంచి సాధించిన విజయానికి సూచికగా విజయదశమిని జరుపుకుంటున్నామంటూ స్టెమ్‌స్పార్క్ రెజొనెన్స్ శ్రీనగర్ మన సంస్కృతి సంప్రదాయాలు పాటిస్తూనే నూతన ఆవిష్కరణలకు విద్యార్థులలో నైపుణ్యాలను పెంపొందించుటకు చక్కటి ప్రణాళికలను సిద్ధంచేసి ఆచరిస్తుందంటూ బతుకమ్మలతో వచ్చి అలరించిన విద్యార్థినిలను, ఉపాధ్యాయినిలను మరియు తల్లిదండ్రులను అభినందిస్తూ అందరికి బతుకమ్మ, దసరా శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో స్కూల్ డైరెక్టర్ కొండా కృష్ణవేణి పాల్గొని మాట్లాడుతూ ఆడపిల్లలందరూ ప్రకృతిలోని తీరొక్కపూలను తెచ్చి మహాలయ అమావాస్య మొదలుకొని 9 రోజులు సద్దుల బతుకమ్మతో తెలంగాణ పూల పండుగ జరుపుకుంటూ రకరకాల పిండి వంటలను ప్రసాదాలుగా చేస్తూ తెలంగాణ సంస్కృతిని, గొప్పతనాన్ని తెలియజేస్తూ కుటుంబమంతా కలకాలం సుఖసంతోషాలతో ఉండాలని గౌరమ్మను పూజిస్తూ జరుపుకునే పూలపండుగ, ప్రకృతిపండుగ ఆడపడుచుల కేరింతల పండుగ బతుకమ్మ పండుగని తెలియజేస్తూ అందరికి బతుకమ్మ, దసరా శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కె.సురేష్, ఉపాధ్యాయులు మరియు ఉపాధ్యాయేతర సిబ్బంది, విద్యార్థిని, విద్యార్థులు మరియు తల్లిదం డులు పాల్గొన్నారు.




# బతుకమ్మ ఆట,పాట కేంద్రాల్లో సౌకర్యాలు ఏర్పాటు చేయాలి

**మహిళలకు ఇబ్బందులు లేకుండా ఘాట్లు సిద్ధం చేయాలి**

**మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని సుజాత**





మధిర, అక్టోబర్ 10 (జనంసాక్షి):
తెలంగాణ సాంస్కృతిక వైభవానికి ప్రతీక అయిన బతుకమ్మ సంబరాలు మధిర మున్సిపాలిటీలో వైభవంగా ప్రారంభమయ్యాయి. శనివారం ఇల్లందులపాడులో మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని సుజాత సంప్రదాయబద్ధంగా వెంపలి చెట్టును నాటి,పసుపు–కుంకుమలతో ప్రత్యేక పూజలు నిర్వహించడం ద్వారా ఈ వేడుకలకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఇల్లందులపాడులో జరిగిన ప్రారంభ వేడుకల్లో చైర్ పర్సన్ సుజాత మాట్లాడుతూ,వెంపలి చెట్టు ప్రాముఖ్యతను వివరించారు.పురాణాల ప్రకారం రాక్షస సంహారం అనంతరం ఏర్పడిన బూడిద నుంచి పసుపు రంగు గౌరమ్మతో పాటు ఈ వెంపలి చెట్టు ఉద్భవించిందని భక్తుల ప్రగాఢ విశ్వాసమని తెలిపారు.అందుకే ఈ చెట్టును సాక్షాత్తు గౌరీదేవి స్వరూపంగా భావించి పూజిస్తామని ఆమె పేర్కొన్నారు.

**మహిళలకు అసౌకర్యం కలగకుండా ప్రత్యేక ఏర్పాట్లు**

మధిర పట్టణంలో మహిళలు బతుకమ్మ ఆడే ప్రాంతాలను మున్సిపల్ అధికారులు తక్షణమే పరిశీలించాలని ఆమె ఆదేశించారు.మహిళలకు ఎక్కడా ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని స్పష్టం చేశారు.ప్రధానంగా ఆయా కేంద్రాల్లో పారిశుద్ధ్యాన్ని మెరుగుపరచడంతో పాటు,అంతరాయం లేకుండా విద్యుత్ సౌకర్యం కల్పించాలని సూచించారు.

**నిమజ్జన ఘాట్లను సిద్ధం చేయాలి**

బతుకమ్మ నిమజ్జన ఘాట్లను పూర్తిగా సిద్ధం చేయాలని,ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు లేదా ప్రమాదాలు చోటుచేసుకోకుండా ముందస్తు భద్రతా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.నిమజ్జన వేడుకలు ముగిసే వరకు ప్రత్యేక సిబ్బందిని పర్యవేక్షణలో ఉంచాలని ఆమె స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక మహిళలు పాల్గొన్నారు.

## ఖమ్మంలో మోడీ దిష్టిబొమ్మ దగ్ధం



ఖమ్మం కార్పొరేషన్ అక్టోబర్ 10 జనం సాక్షి)

రాజ్యాంగ వ్యతిరేకంగా ఓటర్ జాబితాల నుండి సర్ ప్రక్రియ ముసుగులో దేశంలో 13కోట్ల యువత ఓట్లను అ ప్రజాస్వామికంగా తొలగించడం దేశంలో నియంతృత్వ పాలన కొనసాగాడానికి నిదర్శనమని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా కార్యదర్శి సి వై పుల్లయ్య విమర్శించారు. ఢిల్లీలో తలపెట్టిన నిరసన ఉద్యమాన్ని జరగకుండా ఉద్యమకారులను అడ్డుకుంటూ నిషేధాజ్ఞలు విధించడాన్ని నిరసిస్తూ, సిపిఎంఎల్ మాస్ లైన్ ఆధ్వర్యంలో శనివారం ఖమ్మంలో గట్టయ్య సెంటర్ లో నరేంద్ర మోడీ, ఎన్నికల ప్రధాన అధికారి జ్ఞానేష్ కుమార్ ల దిష్టిబొమ్మను వ్యక్తం చేయడం జరిగింది. ఈ సందర్భంగా సి వై పుల్లయ్య మాట్లాడుతూ, సర్ ప్రక్రియలో భాగంగా చనిపోయిన వారు, ఎక్కువ చోట్ల ఓటు ఉన్న వారిని తొలగించడం పేరుతో నిజమైన యువత ఓట్లను కుట్ర పూరితంగా, ప్రభుత్వాలను ప్రశ్నించే యువత, ఉద్యమకారులు, ప్రతిపక్షాలు, మైనారిటీలు, దళితులు తదితరుల ఓట్లను తొలగించడం ప్రజాస్వామ్య దేశంలో రాజ్యాంగ ఉల్లంఘనకు పాల్పడటమేనని విమర్శించారు. సర్ ప్రక్రియనే ఒక దుర్మార్గమైన ప్రజా వ్యతిరేకమైన ప్రక్రియని, బిజెపి ఆర్ఎస్ఎస్ ప్రభుత్వం దేశంలో మనువాద ప్రభుత్వాలను సుస్థిరపరచుకోవటానికి పథకం ప్రకారము, ఓట్ల సవరణ పేరుతో నిజమైన,అర్హులైన ఓటర్లను జాబితాల నుండి తొలగించే దుర్మార్గ చర్యలకు పూనుకుంటుందని ఆయన విమర్శించారు. నరేంద్ర మోడీ అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను విమర్శిస్తూ ఉద్యమిస్తున్న వారి మీద తీవ్రమైన నిర్బంధకాండను, అందులో భాగంగా అరెస్టులు భాష్ప వాయుగోళాలు పేల్చడం,లాఠీచార్జీలు చేయడం,హింసాత్మక చర్యలకు పాల్పడడం,పారా మిలిటరీ బలగాలను, పోలీసులను,ఇతర సరిహద్దు భద్రత దళాలను35వేల మందిని ఢిల్లీ నగరం అంతా నింపి భయభ్రాంతులకు గురి చేయటం, ప్రజాస్వామ్యం కూని చేయబడిందని ఆయన విమర్శించారు. దేశం నలుమూలల నుండి ఢిల్లీ నగరానికి వస్తున్న రైళ్లను, ఢిల్లీలోని మెట్రో స్టేషన్ల ను, విమాన సర్వీసులను బ స్సు లను బంద్ బందు చేయించడం పరిపాలనకు నిదర్శనమని ఆయన విమర్శించారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా నాయకులు ఆవుల వెంకటేశ్వర్లు, జిరామయ్య, ఆవుల అశోక్,పార్టీ డివిజన్ కార్యదర్శి టీ ఝాన్సీ,పి ఓ డబ్ల్యు రాష్ట్ర కార్యదర్శి సి హెచ్ శిరోమణి,పి డి ఎస్ యు రాష్ట్ర అధ్యక్షులు కె పృథ్వీ, జిల్లా అధ్యక్షులు టీ లక్ష్మణ్,టీ యు సి ఐ జిల్లా ఉపాధ్యక్షులు కె శ్రీనివాస్, పార్టీ నగర కార్యదర్శి పి శోభ ,నాయకులు అజాద్,జె భరత్, కంకణాలశ్రీ ను,కె లక్ష్మి,సత్తార్,టీ లక్ష్మణ్, టీ మురళి,నిర్మల,పి వెంకట్, త్రినాద్ తదితరులు పాల్గొన్నారు.

## గాయత్రి మానసిక దివ్యాంగుల సేవా సంస్థలో అన్నదానం

### సేవా దృక్పథంతో ముందుకొచ్చిన గుర్రం రాజేష్-రేణుక దంపతులు



ఖమ్మం (జనంసాక్షి):

సమాజంలో ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లలకు తోడుగా నిలవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని చాటుతూ, ఖమ్మం సహకార్ నగర్ బోదేపూడి స్తూపం సమీపంలోని గాయత్రి మానసిక దివ్యాంగుల సేవా సంస్థలో గుర్రం రాజేష్-రేణుక దంపతులు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు సంస్థలోని ప్రత్యేక చిన్నారులకు తాజా పండ్లను పంపిణీ చేశారు. అనంతరం పిల్లలందరికీ పౌష్టికాహారంతో కూడిన అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రాజేష్?రేణుక దంపతులు పిల్లలతో సరదాగా గడుపుతూ, వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. దాతల ఔదార్యాన్ని కొనియాడుతూ సంస్థ వ్యవస్థాపకులు చట్టు నందిని లక్ష్మీనారాయణ వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. సమాజంలో ఆదరణ కోరుకునే దివ్యాంగ చిన్నారులను ప్రోత్సహించడానికి మరికొందరు దాతలు స్వచ్ఛందంగా ముందుకు రావాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ ఆర్. సైదులు, పి. మంజుల, నాగయ్య, భారతమ్మ తదితరులు పాల్గొన్నారు.

## రీ సర్వే పనులను పరిశీలించిన సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్

పెనుబల్లి అక్టోబర్ 10 (జనంసాక్షి)

పెనుబల్లి మండలం తుమ్మలపల్లి గ్రామంలో శనివారం కల్లూరు డివిజన్ సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ రీసర్వే పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా రీసర్వే ప్రక్రియలో జరుగుతున్న పనుల పురోగతిని సమీక్షించి, రైతులతో ముఖాముఖిగా మాట్లాడి వారి అభిప్రాయాలు, సమస్యలను తెలుసుకున్నారు. రీసర్వే పనులను పారదర్శకంగా, ఖచ్చితత్వంతో నిర్వహిస్తూ, రైతుల సందేహాలను పరిష్కరించి పనులను నిర్ణీత గడువులో పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు.





## బాలపేటలో వైభవంగా దుర్గమ్మ ఆగమనం

### ప్రత్యేక పూజల్లో పాల్గొన్న బి.ఆర్.ఎస్. నేత భూక్యా అశోక్

ఖమ్మం (జనంసాక్షి):

ఖమ్మం నగరంలోని 8వ డివిజన్ బాలపేటలో నిర్వహించిన దుర్గమ్మ తల్లి ఆగమనం వేడుకలు భక్తిశ్రద్ధలతో, అత్యంత వైభవంగా జరిగాయి. ఉత్సవ కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు 8వ డివిజన్ బి.ఆర్.ఎస్. నాయకుడు భూక్యా అశోక్ ఈ కార్యక్రమంలో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయ ప్రాంగణంలో ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక మహిళలు, యువకులు, భక్తులను ఆయన ఆప్యాయంగా పలకరించారు. అనంతరం భూక్యా అశోక్ మాట్లాడుతూ, దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలను ప్రజలంతా ప్రశాంత వాతావరణంలో, భక్తిప్రపత్తులతో జరుపుకోవాలని పిలుపునిచ్చారు. దుర్గమ్మ తల్లి కృపాకటాక్షాలతో ప్రతి కుటుంబం సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని, నగర ప్రజలందరికీ అంతా మంచే జరగాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ ప్రతినిధులు, స్థానిక నాయకులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రపంచానికి వెలుగులు పంచిన మహనీయుడి ఇంటిని సందర్శించడం మధురానుభూతి

### న్యూజెర్సీలో థామస్ అల్వా ఎడిసన్ నివాసం, ప్రయోగశాలను సందర్శించిన సీనియర్ జర్నలిస్టు మువ్వా రామకృష్ణ దంపతులు



మధిర, అక్టోబర్ 10 (జనంసాక్షి):

ప్రపంచానికి వెలుగులు ప్రసాదించిన మహనీయుడు థామస్ అల్వా ఎడిసన్ నివసించిన ఇంటిని, ఆయన ఆవిష్కరణలకు వేదికైన ప్రయోగశాలను సందర్శించడం ఎంతో గొప్ప అనుభూతినిచ్చిందని సీనియర్ జర్నలిస్టు, మధిర సేవా సమితి ప్రధాన కార్యదర్శి మువ్వా రామకృష్ణ తెలిపారు. ఈరోజు మువ్వా రామకృష్ణ దంపతులు అమెరికాలోని న్యూజెర్సీలో ఉన్న థామస్ అల్వా ఎడిసన్ నివాసాన్ని, బల్బు, గ్రామఫోన్‌కు సంబంధించిన ఆవిష్కరణలు జరిగిన ప్రయోగశాలను సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రపంచానికి వెలుగుల బాట చూపిన మహానుభావుడు ఎడిసన్ నివసించిన ఇంటిని, ఆయన పరిశోధనలు సాగించిన ప్రదేశాన్ని ప్రత్యక్షంగా సందర్శించడం జీవితంలో మరిచిపోలేని అనుభూతి అని పేర్కొన్నారు. విజ్ఞాన శాస్త్ర అభివృద్ధికి ఎడిసన్ చేసిన కృషి ప్రపంచ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందని మువ్వా రామకృష్ణ అన్నారు.

## ఉచిత పోలీస్ శిక్షణకు 297 మంది గిరిజన అభ్యర్థుల హాజరు

### మెరిట్ ఆధారంగా 100 మందికి శిక్షణకు అవకాశం



భద్రాచలం అక్టోబర్ 10 (జనంసాక్షి)

భద్రాచలం ఐటీడీఏ ఆధ్వర్యంలో ఎస్సై, పోలీస్ ఉద్యోగాల ఉచిత శిక్షణకు గిరిజన అభ్యర్థుల ఎంపిక ప్రక్రియలో భాగంగా నిర్వహించిన స్క్రీనింగ్ పరీక్షలు విజయవంతంగా ముగిశాయి. ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా పరీక్షలను నిర్వహించినట్లు పీఈటీసీ ప్రిన్సిపాల్ డాక్టర్ వీరు నాయక్ తెలిపారు. శనివారం భద్రాచలం బీఈడీ కళాశాలలో ప్రిన్సిపాల్ నాగమణి, ఏటీడీఓ చంద్రమోహన్ పర్యవేక్షణలో ఈ పరీక్షలు నిర్వహించారు. ఎస్సై, పోలీస్ ఉద్యోగాల శిక్షణ కోసం మొత్తం 321 మంది గిరిజన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోగా, 297 మంది పరీక్షలకు హాజరయ్యారు. పరీక్షల్లో ప్రతిభ కనబరిచిన వారిలో మెరిట్ ప్రాతిపదికన 100 మందిని ఉచిత శిక్షణకు ఎంపిక చేయనున్నట్లు వీరు నాయక్ వెల్లడించారు. ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ ఆదేశాలు, గిరిజన సంక్షేమ శాఖ ఉప సంచాలకులురాలు చందన సూచనల మేరకు ఈ ఎంపిక ప్రక్రియ నిర్వహించారు. కార్యక్రమంలో ఏసీఎంఓ రమేష్, ఇన్‌చార్జి ఏఓ రామకృష్ణారెడ్డి, సిబ్బంది రమణమూర్తి, అశోక్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## మధిర మండల అభివృద్ధికి మరో ముందడుగు

### ◆రూ.10.50 కోట్లతో ఏడు రోడ్లకు ప్రభుత్వ అనుమతులు ◆భట్టి విక్రమార్క కృషితో గ్రామీణ రహదారుల అభివృద్ధికి పెద్దపీట



మధిర, అక్టోబర్ 10 (జనంసాక్షి):

మధిర నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో ముందుకు నడిపిస్తూ, గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యతనిస్తున్న ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క కృషితో మధిర మండలంలో మరో కీలక అభివృద్ధి కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. మడుపల్లి పరిధిలోని ఏడు రోడ్డు పనులకు రూ.10.50 కోట్ల అంచనా వ్యయంతో ప్రభుత్వం పరిపాలనా అనుమతులు మంజూరు చేసింది. శనివారం మధిర పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పారుపల్లి విజయకుమార్, మధిర పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తలుపుల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. మధిర నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యంగా ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు.రాష్ట్రంలో అనేక ప్రాంతాలకు ఆదర్శంగా నిలిచేలా మధిర నియోజకవర్గంలో అభివృద్ధి పనులకు ప్రాధాన్యత ఇస్తున్నారని, ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో రహదారుల సమస్యలను పరిష్కరించేందుకు ప్రత్యేక దృష్టి సారిస్తున్నారని పేర్కొన్నారు. మండలంలోని గ్రామాలకు మెరుగైన రహదారి సౌకర్యాలు కల్పిస్తూ, రైతులు, విద్యార్థులు, ప్రజల రాకపోకలకు ఇబ్బందులు లేకుండా చర్యలు చేపడుతున్నారని తెలిపారు.ఈ రోడ్ల నిర్మాణంతో గ్రామీణ ప్రాంతాల్లో రవాణా సౌకర్యాలు మెరుగుపడటమే కాకుండా, వ్యవసాయ రంగానికి, స్థానిక ప్రజల దైనందిన ప్రయాణాలకు ఎంతో ప్రయోజనం చేకూరనుందని వారు తెలిపారు.మధిర నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయాలనే సంకల్పంతో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ముందుకు సాగుతున్నారని, గ్రామాల అభివృద్ధి నుంచి పట్టణ మౌలిక సదుపాయాల వరకు ప్రతి అంశంపై ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారని అన్నారు.మధిర అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తూ, గ్రామీణ ప్రాంతాలకు రహదారి సౌకర్యాలు కల్పించేందుకు నిధులు మంజూరు చేయిస్తున్న ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కకి ఈ సందర్భంగా వారు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మధిర మున్సిపాలిటీ చైర్మన్ సామినేని సుజాత, వైస్ చైర్మన్ కోనాధని కుమార్, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు వేమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, కౌన్సిలర్ శీలం నర్సిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు రంగా శీను, సామినేని రామనాథం, మోదుగు బాబు, తన్నీరు రామకృష్ణ, జాకీర్ హుస్సేన్ పాల్గొన్నారు.